ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 04 నవంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 248 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: నవమి - 11:56:33 వరకు నక్షత్రంమాఘ - 27:27:08 వరకు కరణంగర - 11:56:33 వరకు, వణిజ - 23:27:51 వరకు పక్షంకృష్ణ యోగంశుక్ల - 09:53:39 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికలు

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్,

మిగతా 2లో..

అర్హత ఉంటే రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసా

భారతీయ విద్యార్థులకు బ్రిటన్ ఊరట

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): బ్రిటన్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు ఊరటనిచ్చే ప్రకటన వెలువడింది. ఎంపిక చేసిన అర్హత కలిగిన యూనివర్సిటీల్లో చదువు పూర్తి చేసిన

మిగతా 2లో..



ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

పాఠశాలపై బాంబుల వర్షం..

33 మందికి పైగా మృతి..!?

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): అమెరికా మధ్యవర్తిత్వంతో శాంతి చర్చలు ప్రారంభం కానున్న వేళ ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడికి తెగబడింది. ఓ గ్రామంలోని పాఠశాలపై జరిగిన ఈ దాడిలో కనీసం 33 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ సహాయక సిబ్బంది శిథిలాలను తొలగిస్తూ లోపలి చిక్కుకున్నవారి కోసం గాలిస్తున్నారు. ఈ దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. ఖార్కీవ్‌లోని ఒక ఆసుపత్రిపై కూడా రష్యా మంగళవారం దాడి చేసిందని, కార్డియాలజీ విభాగంలో చికిత్స పొందుతున్నవారిలో 73 మంది గాయపడ్డారని జెలెన్‌స్కీ తెలిపారు. రెండో

మిగతా 12లో..

ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి చర్చలు

చర్చలకు అమెరికా మధ్యవర్తిత్వం

ఈనెల 10, 11న అబుదాబిలో కీలక భేటీ!

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా మరో కీలక దౌత్య ప్రయత్నానికి సిద్ధమైంది. ఇరు దేశాల మధ్య శాంతి దిశగా చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు మధ్యవర్తిత్వం వహించనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 10, 11 తేదీల్లో యునైటెడ్ అరబ్

మిగతా 2లో..

పడిపోయిన యూనివర్సిటీల ర్యాంకులు!

12 లో

తీరం దాటిన మురసు తుఫాన్

తీరం దాటి బలహీనపడ్డ తుఫాన్

తెలంగాణకు భారీ వర్షసూచన..

ఈశాన్య జిల్లాల్లో అతి భారీ వర్షాలు



హైదరాబాద్, నవంబర్ 03(ప్రజాజ్యోతి): మురసు తుఫాన్ ఆంధ్రప్రదేశ్లో తీరం దాటిన తర్వాత బలహీనపడింది. అయినప్పటికీ తెలంగాణలో, ముఖ్యంగా ఈశాన్య జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రఘు తెలిపారు. హైదరాబాద్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, గంటకు 30--40 నాట్స్ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. పగటి ఉష్ణోగ్రత 35 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రత 24 డిగ్రీల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. గత ఆరు గంటల్లో

మిగతా 2లో..

నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు!

కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం

రూ.6.78 కోట్ల దొంగనోట్లు స్వాధీనం

నలుగురు నిందితుల అరెస్టు.. మరో ముగ్గురు పరారీ

ప్రింటర్లు, స్కానర్లు, కట్టింగ్ యంత్రాలు సహా భారీగా సామగ్రి పట్టివేత

నకిలీ కరెన్సీ నోట్ల తయారీ ముఠా గుట్టును అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు రట్టు చేశారు. సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో మహేశ్వరం జోన్ పరిధిలోని ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసులు, షాద్‌నగర్ ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్ఓటీ) సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో నకిలీ నోట్ల తయారీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేశారు.



12 లో

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించండి

మహారాష్ట్ర ముంపు బాధితులకు పరిహారం అందిస్తాం

భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు సిద్ధం

అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో జమ

సర్వే నిర్వహించేందుకు కూడా అభ్యంతరం లేదు

రెండు రాష్ట్రాల మధ్య నిరంతర చర్చలు అవసరం

సమన్వయంతో ప్రాజెక్టుల అడ్డంకులను పరిష్కారం

మహారాష్ట్రతో నిరంతరం సంప్రదింపులు జరపాలి

అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం

నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 03(ప్రజాజ్యోతి): తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఎదురవుతున్న అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్రతో ఉన్న అంశాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ప్రాజెక్టు కారణంగా మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచేందుకు కూడా తమకు అభ్యంతరం లేదని వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ముంపు భూములపై సర్వే చేపట్టినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేయడం ఈ సమీక్షలో కీలక పరిణామంగా మారింది. తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్రతో ఇటీవల జరిగిన చర్చలు, ప్రాజెక్టుకు సంబంధించిన

మిగతా 2లో..



చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

పట్టణ ప్రాంతాలు నివసించే ప్రాంతాలే కాదు

దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధానమైనవి కూడా

భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): మన దేశంలోని వందలాది చిన్న పట్టణాలను ఆర్థిక వృద్ధి కేంద్రాలుగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదని, దేశ ఆర్థిక కార్యకలాపాలకు అవి ప్రధాన కేంద్రాలని ఆయన నొక్కి చెప్పారు. రూ. 21,800 కోట్లతో నిర్మించిన పుణె మెట్రో

మిగతా 12లో..

మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు ఏఐతో చెక్

ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ ప్రారంభం

వారం రోజుల్లో టెండర్లు పిలవాలని తుమ్మల ఆదేశం

హైదరాబాద్, నవంబర్ 03(ప్రజాజ్యోతి): మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు పంటల కొనుగోళ్లు, విక్రయాల్లో పారదర్శకత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. దేశంలోనే తొలిసారిగా

మిగతా 12లో..



మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక కౌన్సిల్

మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 03(ప్రజాజ్యోతి): మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడంతో పాటు వారి వ్యాపారాల విస్తరణకు పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు, విధానపరమైన సహకారం అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. మహిళా పారిశ్రామికవేత్తల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు పారిశ్రామిక రంగంలో మరింతగా ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం, అవకాశాలు కల్పించడంపై

మిగతా 12లో..

సర్ లిస్ట్‌లో పేరు లేకుంటే మళ్లీ ఫారం- 6 ఇవ్వొచ్చు

ఓటర్ల ఆందోళనలపై స్పష్టతనిచ్చిన ఈసీ

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ముసాయిదా లిస్టులో పేర్లు కనిపించని ఓటర్ల ఆందోళనలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టత ఇచ్చింది. గతంలో ఓటు హక్కు ఉండి, ప్రస్తుత ముసాయిదా జాబితాలో పేర్లు లేని పౌరులు- ఓటర్ల జాబితాలో తమ పేరును తిరిగి చేర్చుకోవడానికి నిరభ్యంతరంగా ఫారం- 6 సమర్పించవచ్చని స్పష్టం చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితాలో

మిగతా 2లో..



సంపాదకీయం

స్థానిక ఎన్నికల్లో కూటమి హవా

ఏపీలో పట్టణ స్థానిక ఎన్నికల్లో కూటమి హవా స్పష్టంగా కనిపిస్తోంది. మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లోనూ కూటమి పార్టీలు దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే 17 ఏకగ్రీవాలు కాగా అందులో తెలుగుదేశం 15, జనసేన, బీజేపీ ఒక్కో చోట పాగా వేశాయి. మిగతా 70 చోట్ల ఛైర్ పర్సన్ అభ్యర్థులకు ఎన్నికలు జరగ్గా ఇవాళ ఒక్కొక్కటిగా వెలువడవుతున్న ఫలితాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేస్తున్నారు. వైఎస్ జగన్ కంచుకోట పులివెందుల పురపాలక సంఘాన్ని కూటమి కైవసం చేసుకుంది. మొత్తం 40 వార్డుల్లో 37 చోట్ల కూటమి గెలుపొందగా, మూడు వార్డుల్లో వైఎస్సార్సీపీ విజయం సాధించింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి గీతాకుమారి విజయం సాధించారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మున్సిపాలిటీలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. 23 వార్డులను కూటమి అభ్యర్థులే గెలుచుకున్నారు. టీడీపీ-21 వార్డులను కైవసం చేసుకుంది. జనసేన, బీజేపీ చెరో స్థానంలో విజయం సాధించాయి. ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి త్రివేంద్రమూర్తి ప్రత్యర్థి వైఎస్సార్సీపీ అభ్యర్థి కె.శ్రీనివాసులపై 6353 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. పుట్టపర్తి పురపాలికలోనూ జనసేన జెండా పాతింది. పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎమ్.ఈశ్వర్ గెలుపొందారు. తాడిపత్రి పట్టణ ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టారు. ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా రేష్మా పర్వీన్ విజయం సాధించారు. ఇక్కడ మొత్తం 48 వార్డులుండగా 45లో టీడీపీ, జనసేన ఒకటి, బీజేపీ రెండు స్థానాలు కైవసం చేసుకున్నాయి. వైఎస్సార్సీపీ హయాంలో జరిగిన స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం మొత్తంమీద టీడీపీ గెలిచిన ఏకైక మున్సిపాలిటీ తాడిపత్రి! విపక్షంలో ఉండగానే సత్తా చాటిన సైకిల్ పార్టీ ఈసారి అధికారంలో ఉండటంతో అదరగొట్టింది. 48 వార్డుల్లో 26 చోట్ల వైఎస్సార్సీపీ అభ్యర్థులు పోటీలోనే లేరు. మిగిలినచోట్ల నిలబడినా ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. కల్యాణదుర్గం మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి బుట్నా లక్ష్మి 11,565 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కదిరి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి షేక్ అర్షియాభాను 905 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. తిరుపతి జిల్లా వెంకటగిరిలో వార్ వన్‌సైడ్ అయింది. పురపాలికను టీడీపీ కైవసం చేసుకుంది. 36 వార్డుల్లో 31 చోట్ల కూటమి గెలిచింది. ఛైర్‌పర్సన్‌గా తెలుగుదేశం అభ్యర్థి దొంతు శారద విజయం సాధించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఆమె మొదటి నుంచి తన ప్రత్యర్థి బి.దీవెనపై స్పష్టమైన ఆధిక్యతను కనబర్చి విజయ ఢంకా మోగించారు. శారద 2014-2019 మధ్య మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా చేశారు. ఆ తర్వాత వైఎస్సార్సీపీలో చేరి 2021లో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్‌గానూ వ్యవహరించారు. అనంతరం టీడీపీ గూటికి చేరారు. పట్టణంలో బాగా ప్రభావం చూపే పద్మశాలి సామాజికవర్గానికి చెందినవారు కావడం, ఎమ్మెల్యే, ఆయన వర్గం పూర్తిగా మద్దతుగా నిలవడం కూటమి బలం శారదకు బాగా కలిసొచ్చాయి. సూళ్లూరుపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ టీడీపీ అభ్యర్థి పిట్ల సుహాసిని 8,784 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 32 వార్డుల్లో టీడీపీ 26, జనసేన 1, బీజేపీ 2, వైఎస్సార్సీపీ 3 చోట్ల విజయం సాధించింది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మున్సిపాలిటీలో పసుపు జెండా ఎగిరింది. ఉయ్యూరులోని 32 వార్డుల్లో టీడీపీ 21, జనసేన 7 స్థానాలు కైవసం చేసుకున్నాయి. వైఎస్సార్సీపీ 2 చోట్ల మాత్రమే ప్రభావం చూపగలిగింది. పురపాలిక ఛైర్మన్‌గా ప్రవీణ్ కుమార్ గెలుపొందారు. ప్రవీణ్‌కుమార్‌కు కూటమి బలం, స్థానికంగా ఉండే సంబంధాలు బాగా కలిసొచ్చాయి. పెడన మున్సిపాలిటీలో జనసేన జెండా పాతింది. ఛైర్‌పర్సన్‌గా జనసేన అభ్యర్థి బళ్లా జ్యోత్స్నరాణి విజయం సాధించారు. పెడన మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. పాత కౌన్సిల్‌లో ఛైర్‌పర్సన్‌గా ఒకే పార్టీలో ఉండి చెరో రెండున్నరేళ్లు పనిచేసినవారే ఇప్పుడు వేర్వేరు పార్టీల నుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ పడటం ఆసక్తి రేపింది. జనసేన అభ్యర్థిగా బరిలోకి దిగిన బళ్లా జ్యోత్స్నరాణి వైఎస్సార్సీపీ అభ్యర్థి కటకం నాగకుమారిపై 4380 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పెడనలో బళ్లా కుటుంబానికి ఉన్న పట్టు చేనేత కుటుంబాల సహకారం జ్యోత్స్నరాణిని విజయతీరాలకు చేర్చాయి. జగ్గయ్యపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ టీడీపీ అభ్యర్థి నరేంద్రుల వినీత 15,000లకు పైగా ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. 36 వార్డుల్లో టీడీపీ 26, జనసేన 7, బీజేపీ 1, వైఎస్సార్సీపీ 2 చోట్ల విజయం సాధించారు. ఎన్నికలు జరిగిన మొత్తం 13 మున్సిపల్ కార్పొరేషన్లలోనూ మేయర్ పదవుల విషయంలో కూటమి అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యతలో ఉన్నట్టు ఫలితాలు వస్తున్నాయి. ఇక ఎన్నికలు జరిగిన 79 మున్సిపాలిటీల్లో 76 చోట్ల కూటమి. 3 చోట్ల వైసీపీ ఆధిక్యత కనబరుస్తున్నాయి.వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం ఇస్తున్న పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం పులివెందులలో కూటమి అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ రీపోలింగ్ నిర్వహించాలని, అప్పటివరకు ఓట్ల లెక్కింపును నిలిపివేయాలని వైసీపీ అభ్యర్థి వై.ఎస్.ప్రమీల, ఎంపీ అవినాశ్ రెడ్డి వేసిన పిటిషన్లను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కొట్టివేసింది. దీంతో ఇక్కడ కౌంటింగ్ కొనసాగుతోంది. 2021 ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీని వైరిపక్షం లేకుండా వైసీపీ పూర్తిగా కైవసం చేసుకోగా, ఈసారి ఫలితాల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి బలమైన ప్రభావాన్ని చూపిస్తోంది. పులివెందుల మున్సిపాలిటీ 2005లో ఏర్పడింది. అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గ్రేడ్ త్రీ మున్సిపాలిటీగా ఉన్న పులివెందుల పంచాయతీని అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎప్పుడు వై.ఎస్. కుటుంబం మద్దతున్న అభ్యర్థులే గెలుస్తూ వచ్చారు. కానీ తొలిసారి అక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి ఆధిక్యంలో ఉన్నారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని కూటమి కైవసం చేసుకుంది. 32 వార్డుల్లో టీడీపీ 20, జనసేన 6 స్థానాల్లో విజయం సాధించారు. వైఎస్సార్సీపీ 3 వార్డులతోనే సరిపెట్టుకుంది. ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి రొంగల అనూష గెలుపొందారు. డిగ్రీ చదివిన రొంగల అనూషకు ఆటోమొబైల్ వ్యాపారవేత్త అయిన భర్తకు లోకల్ ప్రజలతో ఉండే సంబంధాలు, కూటమి బలం ప్లస్ అయ్యింది. వైఎస్సార్సీపీ అభ్యర్థిని మేకా సత్యవతి భర్త మాజీ ఎమ్మెల్యే బాలరాజు గట్టిగా ప్రచారం చేసినా ప్రభావం చూపించలేకపోయారు.శ్రీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘాన్ని తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఛైర్‌పర్సన్‌గా టీడీపీ అభ్యర్థి గంగాభవాని విజయం సాధించారు. మొత్తం 36 వార్డుల్లో టీడీపీ 27, జనసేన 3, బీజేపీ 1 చోట గెలవగా వైఎస్సార్సీపీ 4 చోట్ల విజయం సాధించింది. గంగాభవాని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు సతీమణి. రైల్వే వంతెనను అందుబాటులోకి తేవడం, కేంద్రీయ విద్యాలయం ప్రారంభించడం, తాగునీటి కష్టాలు తీర్చేలా పనులు చేస్తుండటం, రోడ్ల రూపురేఖలు మార్చడం వంటివన్నీ కలిసొచ్చి కూటమి పాగా వేసింది. మాచర్ల పురపాలకసంఘంలో కూటమి క్లీన్‌స్వీప్ చేసింది. 36 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం సాధించారు. మున్సిపల్ ఛైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి ఎనుముల సుష్మ గెలుపొందారు. ఏది ఏమైనా నవ్యాంధ్రలో కూటమి తన హవాను కొనసాగిస్తూ పాలనపై మరింత పట్టు సాధించింది అనేది జగమెరిగిన సత్యం.

తీరం దాటిన మురసు తుఫాన్



మొదటిపేజీ తరువాయి..

గంటకు 7 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ ప్రస్తుతం విజయవాడకు 70 కిలోమీటర్ల పశ్చిమ నైరుతి దిశలో కేంద్రీకృతమై ఉంది. అలాగే నందిగామకు 70 కిలోమీటర్లు, తెలంగాణలోని నల్గొండకు 120 కిలోమీటర్లు, ఖమ్మంకు 120 కిలోమీటర్ల దూరంలో కొనసాగుతోంది. భద్రాచలానికి 190 కిలోమీటర్ల దక్షిణ నైరుతి దిశలో ఉన్నట్లు విశాఖ వాతావరణ శాఖ డైరెక్టర్ పి. లక్ష్మీ నరసింహమూర్తి వెల్లడించారు.

నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5.30 గంటల సమయానికి మురసు తుపాను ప్రభావంతో గంటకు 65 నుంచి 75 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఈదురుగాలుల వేగం గరిష్ఠంగా గంటకు 85 కిలోమీటర్ల వరకు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను ఉత్తర వాయువ్య దిశగా కదులుతున్న నేపథ్యంలో ఏపీతో పాటు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలపై కూడా దీని ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా తుపాను సమీప ప్రాంతాల్లో గాలుల తీవ్రతపై అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. అయితే మురసు తుపాను విషయంలో మరో కీలక పరిణామం చోటుచేసుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం తుపానుగా కొనసాగుతున్న వ్యవస్థ క్రమంగా బలహీనపడుతూ నవంబర్ 3వ తేదీ అర్ధరాత్రి సమయానికి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వెల్లడించింది. అప్పుడు గాలుల వేగం గంటకు 55 నుంచి 65 కిలోమీటర్లకు తగ్గవచ్చని, గరిష్ఠంగా 75 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. దీంతో మురసు తుపాను ప్రభావం ఎప్పుడు పూర్తిగా తగ్గుతుంది? రానున్న గంటల్లో



వాతావరణ పరిస్థితులు ఎలా మారతాయన్న దానిపై ఏపీ, తెలంగాణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించండి

మొదటిపేజీ తరువాయి..

వివిధ అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రెండు రాష్ట్రాల మధ్య గతంలో కుదిరిన ఒప్పందాలు, ఇతర కీలక అంశాలకు సంబంధించిన పత్రాలను సమగ్రంగా సిద్ధం చేసి మహారాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఎలాంటి సందేహాలు తలెత్తకుండా అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అక్కడి అధికారులకు అందించాలని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ

చేయవద్దని.. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలు, గత చర్చలకు సంబంధించిన ఆధారాలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం లేకుండా నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని చెప్పారు. ఈ సమీక్షలో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలపై చర్చించారు.తుమ్మిడిహెట్టి బ్యారేజీ అంశం తెలంగాణ సాగునీటి



విషయంలో ప్రధానంగా ప్రస్తావనకు వస్తున్న అంశం మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల అక్కడి భూములకు నష్టం కలిగే పరిస్థితి ఉంటే.. బాధితులకు తగిన పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. పరిహారం చెల్లింపులకు అవసరమైన నిధులను జాయింట్ అకౌంట్‌లో ఉంచేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ముంపునకు గురయ్యే భూముల విస్తీర్ణం, వాటి వివరాలను నిర్ధారించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహిస్తే సహకరించాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సర్వేకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. దీంతో ముంపు సమస్యను పరిష్కరించేందుకు రెండు రాష్ట్రాల మధ్య సమన్వయానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడైంది. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు.

మహారాష్ట్ర అధికారులకు అవసరమైన సమాచారం అందించడంలో జాప్యం

రంగంలో కీలకమైనది. మహారాష్ట్రలో ముంపు సమస్య, భూసేకరణ, పరిహారం వంటి అంశాలు రెండు రాష్ట్రాల మధ్య చర్చల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పుడు పరిహారం చెల్లించేందుకు సిద్ధమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించడం, ముంపు భూముల సర్వేకు అంగీకరించడం ద్వారా సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేసే ప్రయత్నం జరుగుతోంది. అయితే ఈ నిర్ణయంతోనే ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లు భావించలేమని నిపుణులు చెబుతున్నారు. ముంపు భూముల సర్వే, పరిహారం అంచనాలు, రెండు రాష్ట్రాల మధ్య తదుపరి ఒప్పందాలు వంటి ప్రక్రియలు పూర్తికావాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ అంశాల్లో పురోగతి సాధిస్తే తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి కీలక ముందడుగు పడే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రైతులకు సాగునీటి ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ అంశంపై చర్చలను వేగవంతం చేయాలని భావిస్తోంది.

ఇరాన్‌పై అమెరికా మళ్లీ దాడులు

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. కొన్ని వారాల విరామం తర్వాత ఇరాన్‌పై అమెరికా విరుచుకుపడింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని ఖేష్మ్ దీవిపై అమెరికా సైన్యం దాడులు చేసింది. అయితే ఆత్మరక్షణ కోసమే ఈ దాడులు చేసినట్లు అమెరికా అధికారి వివరించారు. మరోవైపు ఇరాన్‌లోని ఖేష్మ్ ద్వీపంలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు అక్కడి ప్రభుత్వ టెలివిజన్ వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందు రోజు ఈ దాడులు జరగడం గమనార్హం. ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడులు చేపట్టబోమని గతంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే తాజా పరిణామాలు ప్రాంతీయ ఉద్రిక్తతలను మరోసారి తెరపైకి తెచ్చాయి. బందర్ లెంగెహ్ ప్రాంతంలోనూ భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఖేష్మ్ ద్వీపంపై సోమవారం అమెరికా రహస్య సైనిక చర్య చేపట్టినట్లు ది వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం వెల్లడించింది.

ఇటీవలి వారాల్లో ఇరాన్‌పై అమెరికా పరిమిత స్థాయిలో నిర్వహిస్తున్న దాడుల్లో భాగంగానే ఈ చర్య జరిగినట్లు పేర్కొంది. అయితే ఈ దాడుల తీవ్రతను ఉద్దేశపూర్వకంగా పరిమితం చేసినట్లు అమెరికా అధికారులు తెలిపినట్లు కథనం తెలిపింది. ఈ దాడులను అమెరికా అధికారులు ధ్రువీకరించారు. హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు ఇరాన్ ముప్పుగా మారకుండా నిరోధించేందుకు, ఆత్మరక్షణ కోసమే ఈ దాడులు చేసినట్లు వివరించారు. ఖేష్మ్ ద్వీపంపై అమెరికా గతంలోనూ దాడి చేసింది. జూన్ 2న అక్కడి ఇరాన్ సైనిక డ్రోన్ గ్రౌండ్ కంట్రోల్ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఇదిలా ఉండగా హర్మూజ్ జలసంధికి పశ్చిమాన అమెరికాకు చెందిన మరో నిఘా, మధ్యపెట్టే డ్రోన్‌ను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) నౌకాదళం ప్రకటించింది.

సోమవారం నిర్వహించిన ఆపరేషన్‌లో ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ విభాగం ఎంక్యూఎం-170 డ్రోన్‌ను గుర్తించి, దాని మార్గదర్శక, నియంత్రణ వ్యవస్థలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపింది. ఎలాంటి భౌతిక నష్టం లేకుండా దానిని కిందకు దించినట్లు పేర్కొంది. ఈ డ్రోన్‌ను పర్షియన్ గల్ఫ్ తీర ప్రాంతం, ఖేష్మ్ ద్వీపం పరిసరాల్లోని తమ వైమానిక రక్షణ వ్యవస్థల వివరాలను సేకరించేందుకు ఉపయోగించారని ఇరాన్ ఆరోపించింది. మరోవైపు ఇరాన్‌తో చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమేనని ట్రంప్ మరోసారి సంకేతాలిచ్చారు. తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో సోమవారం చేసిన పోస్టులో చమురు ధరలు బ్యారెల్‌కు దాదాపు 10 డాలర్లు తగ్గాయని పేర్కొన్నారు. ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం కుదుర్చుకోవాలని చూస్తోందని రాసుకొచ్చారు. మరోవైపు అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై ప్రతీకార దాడులు చేపట్టే అవకాశం ఉందా? అని విలేకరులు ప్రశ్నించగా, లేదని సమాధానమిచ్చారు. అయితే అమెరికా తదుపరి సైనిక వ్యూహంపై స్పష్టత రాకపోవడంతో ప్రాంతంలో ఉత్కంఠ కొనసాగుతోంది.అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఖతార్ మధ్యవర్తిత్వం వహిస్తోంది. గతవారం ఇరాన్ అధికారులతో రెండు విడతలుగా చర్చలు నిర్వహించినట్లు ప్రాంతీయ అధికారులు వెల్లడించారు. హర్మూజ్‌లో ఇరాన్ దాడులను నిలిపివేస్తే, ప్రతిగా ఇరాన్ ఓడరేవులపై అమెరికా విధించిన దిగ్బంధనాన్ని ఎత్తివేసే ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ వారం మరిన్ని చర్చలు జరగనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒకవైపు ఇరాన్‌తో ఒప్పందం కుదిరే అవకాశాలున్నాయని ట్రంప్ చెబుతుండగా, మరోవైపు ఆ దేశ లక్ష్యాలపై పరిమిత దాడులు కొనసాగుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ కూడా అమెరికా డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. దీంతో దౌత్య చర్చలు ఏ దిశగా సాగుతాయన్నదానిపై అనిశ్చితి నెలకొంది.

మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్‌తో కుదుర్చుకోవాల్సిన ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు విఫలమైతే ఇరాన్‌లోని పికాక్స్ పర్వతాన్ని లక్ష్యంగా చేసుకుని సైనిక దాడులు చేపట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. అమెరికా సైన్యం తలచుకుంటే కేవలం గంట వ్యవధిలోనే ఈ ఆపరేషన్‌ను పూర్తి చేయగలదని వ్యాఖ్యానించారు. అదే సమయంలో ఇరాన్‌తో ఒప్పందం కుదిరేందుకు మంచి అవకాశాలున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ లేదా మెయిల్-



ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన నిర్ణయాలకు, చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపాదించే ప్రతి బిల్లును తన వీటో అధికారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టెక్సాస్, మిచిగాన్, ఐయోవా వంటి కీలక రాష్ట్రాల్లో సెనెట్ స్థానాలకు తీవ్రమైన పోటీ నెలకొంది. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. భారత కాలమానం ప్రకారం బుధవారం (నవంబరు 4) తెల్లవారుజాము 5.30 గంటల నుంచి ప్రాథమిక ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, భారీ సంఖ్యలో ఉన్న మెయిల్-ఇన్ బ్యాలెట్ల లెక్కింపు కారణంగా తుది ఫలితాలపై పూర్తి స్పష్టత రావడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

అర్హత ఉంటే రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసా

మొదటిపేజీ తరువాయి..

అంతర్జాతీయ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ వీసా గడువును రెండేళ్లకు పెంచనున్నట్లు యూకే ప్రభుత్వం ప్రకటించింది. యూనివర్సిటీల నిబంధనల పాటింపు రికార్డు మెరుగ్గా ఉండటంతో పాటు, అక్కడ చదివిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఆశాజనకంగా ఉన్నాయనే ప్రమాణాల ఆధారంగా ఈ అర్హతను నిర్ణయించనున్నారు. ఈ వివరాలను యూకే ప్రభుత్వం బడ్జెట్ పత్రంలో వెల్లడించింది. 2027 జనవరి 1 నుంచి బ్రిటన్‌లో బ్యాచిలర్స్, మాస్టర్స్ డిగ్రీలు పూర్తి చేసిన సాధారణ అంతర్జాతీయ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ వీసా గడువు రెండేళ్ల నుంచి 18 నెలలకు తగ్గనుంది. అయితే వలస నిబంధనలను పక్కాగా పాటించే, తమ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే యూనివర్సిటీల్లో చదువు పూర్తి చేసినవారికి మాత్రం రెండేళ్ల వీసా ఇవ్వాలని బ్రిటన్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. దీంతో యూనివర్సిటీ అర్హతను బట్టి చదువు తర్వాత బ్రిటన్‌లో ఉండే గడువు మారనుంది. చదువు పూర్తయిన తర్వాత బ్రిటన్‌లోనే ఉండి ఉద్యోగ అనుభవం సంపాదించాలనుకునే భారతీయ విద్యార్థులకు ఈ నిర్ణయం ఉపయోగపడనుంది. అంతర్జాతీయ విద్యార్థులను ఆకర్షించడంలో చదువు తర్వాత పని చేసే అవకాశం కీలకంగా మారిందని విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇకపై యూనివర్సిటీ ఎంపికలో ర్యాంకింగ్స్‌తో పాటు ఆ సంస్థ నిబంధనల పాటింపు, విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడంలో దాని పనితీరును కూడా పరిశీలించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. మరోవైపు, ప్రపంచంలోని టాప్ 150 యూనివర్సిటీల్లో అర్హత కలిగిన డిగ్రీలు పొందిన వారికి వర్తించే హై పొటెన్షియల్ ఇండివిడ్యువల్ వీసా పరిధిని కూడా బ్రిటన్ విస్తరించింది. ఈ పథకం కింద వీసాల సంఖ్యను కూడా పెంచనుంది. అయితే రెండేళ్ల గ్రాడ్యుయేట్ వీసాకు సంబంధించి 'హై కాంప్లయన్స్ యూనివర్సిటీ', 'మెరుగైన ఉద్యోగ ఫలితాలు' వంటి అర్హతలను ఎలా నిర్ణయిస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ నిబంధనలు పారదర్శకంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

సర్ లిస్ట్‌లో పేరు లేకుంటే మళ్లీ ఫారం-6 ఇవ్వొచ్చు

మొదటిపేజీ తరువాయి..

ఓటు హక్కును కోల్పోయిన వారిలో ఇటీవల కొన్ని భయాలు నెలకొన్నాయి. ఎందుకంటే మళ్లీ కొత్తగా నమోదు చేసుకునేటప్పుడు వాడే ఫారం- 6 లో 'నేను మొదటిసారి ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం దరఖాస్తు చేసుకుంటున్నాను' అనే ఒక డిక్లరేషన్ ఉంటుంది. అందుకే ఇప్పటికే ఓటు హక్కు ఉండి, సర్ జాబితా నుంచి తొలగింపునకు గురైన వారు ఈ ఫారం సమర్పిస్తే- అది చట్ట ప్రకారం తప్పుడు ప్రకటన చేసినట్లు అవుతుందని, దానివల్ల ప్రజా ప్రాతినిధ్య చట్టం కింద తమపై క్రిమినల్ చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఓటర్లు ఆందోళన చెందారు. ఇలా ఓటర్లలో నెలకొన్న సందేహాలు, ఆందోళనల నేపథ్యంలోనే ఎన్నికల సంఘం దీనిపై క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఒక లేఖ రాసింది. సర్‌లో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేని పౌరులు- డిక్లరేషన్ కారణంగా ఫారం-6 సమర్పించడానికి వెనుకాడుతున్న విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. అలాంటి ఓటర్లు ఎవరూ భయపడాల్సిన పని లేదని, వారంతా నిరభ్యంతరంగా తమ పేరును మళ్లీ చేర్చుకోవడం కోసం ఫారం- 6 సమర్పించవచ్చని ఈసీ స్పష్టం చేసింది.


ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి చర్చలు

మొదటిపేజీ తరువాయి..

ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుదాబిలో ఉక్రెయిన్, రష్యా ప్రతినిధుల మధ్య కార్యాచరణ స్థాయి చర్చలు జరగనున్నాయి. ఈ విషయాన్ని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు

అబుదాబిలో జరగనున్న సమావేశాల్లో యుద్ధానంతర భద్రతా ఏర్పాట్లు, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించే చర్యలు, మానవతా సహాయం, శాంతి ఒప్పందం దిశగా తీసుకోవాల్సిన తదుపరి నిర్ణయాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు విట్‌కాఫ్ తెలిపారు. ఉక్రెయిన్, రష్యా మధ్య కార్యాచరణ స్థాయి చర్చలకు అమెరికా మధ్యవర్తిత్వం వహిస్తుందని పేర్కొన్నారు. యుద్ధానికి ముగింపు పలికేందుకు ట్రంప్ చేపట్టిన ప్రయత్నాల్లో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఇరు దేశాల మధ్య వివిధ స్థాయుల్లో దౌత్యపరమైన సంప్రదింపులు జరుగుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు మాత్రం పూర్తిగా చక్కబడలేదు. దాడులు, ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్‌కు భద్రతా హామీలు కల్పించే అంశంపై అమెరికా మరో కీలక సమావేశానికి కూడా ప్రణాళిక సిద్ధం చేసింది.

ఈ వారం బ్రస్సెల్స్‌లో ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్, ఈయూ, నాటో ప్రతినిధులతో అమెరికా చర్చలు జరపనున్నట్లు విట్‌కాఫ్ వెల్లడించారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్‌కు ఎలాంటి భద్రతా ఏర్పాట్లు అవసరం? భవిష్యత్తులో రష్యా నుంచి ముప్పు ఎదురుకాకుండా ఎలాంటి హామీలు కల్పించాలి? ఐరోపా దేశాల భద్రతా వ్యవస్థలో ఎలాంటి మార్పులు తీసుకురావాలి? వంటి అంశాలు ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా యుద్ధం కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు అవసరమైన పెట్టుబడులు, ఆర్థిక అవకాశాలపైనా కూడా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కీవ్, ఓస్లో, సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో గతంలో జరిగిన సంప్రదింపుల ద్వారా



కొంత పురోగతి సాధించినట్లు అమెరికా ప్రత్యేక రాయబారి పేర్కొన్నారు. ఆ చర్చల్లో వచ్చిన అంశాలను ఆధారంగా చేసుకుని సమగ్రమైన, దీర్ఘకాలిక శాంతి ఒప్పందం దిశగా ముందుకు సాగాలని వాషింగ్టన్ భావిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు భద్రత కల్పించే స్థిరమైన ఒప్పందం కుదరాలన్నదే తమ ఆకాంక్షగా పేర్కొన్నారు.

కిష్టాపూర్ పాఠశాల విద్యార్థులకు ఎన్నికల అవగాహన క్విజ్





జన్నారం, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : జన్నారం మండలంలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీఈఓ ఆదేశాల మేరకు సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా మండల తహసిల్దార్ బక్కయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల అవగాహన క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. క్విజ్ లి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ బక్కయ్య విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రజాస్వామ్య విలువలు, ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ వెంకటేశం పాఠశాల ఉపాధ్యాయులు దాముఖ కరుణాకర్, ప్రకాష్ నాయక్, జాడి మురళి, గోవర్ధన చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వనాథ ఆలయ పునర్నిర్మాణ పనులపై ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక పర్యవేక్షణ





మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల పట్టణంలోని భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన శ్రీ విశ్వనాథ ఆలయాన్ని మరింత వైభవంగా పునర్నిర్మించాలనే లక్ష్యంతో చేపట్టిన పనులను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్వయంగా పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించారు. మంచిర్యాల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన శ్రీ విశ్వనాథ ఆలయాన్ని ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా తీర్చిదిద్దడంతో పాటు, భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ పునర్నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లున్నారు. ఆలయ అభివృద్ధి పనులు నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా సాగాలనే ఉద్దేశంతో స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ఈఓ ముక్త రవి, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గుండ సుధాకర్, మంచిర్యాల జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి తీరంలోని మహాప్రస్థానాన్ని సందర్శించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలేజీ రోడ్డులో గోదావరి నది తీరాన ఉన్న మహాప్రస్థానాన్ని మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) రాహుల్ కిషన్ జాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా మహాప్రస్థానంలోని ఏర్పాట్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్, అడిషనల్ కమిషనర్ రాజు, టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ గుండ సుధాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ సింగతి మురళి, జిల్లా ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, కార్పొరేటర్లు, మహాప్రస్థాన కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో పరిశోధనా పత్రం సమర్పించిన డాక్టర్ ఎం.జ్యోతి



మంచిర్యాల, 3, నవంబర్ (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతిగా (హెచ్ఓడీ) విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.జ్యోతి జాతీయ స్థాయి సదస్సులో పరిశోధనా పత్రాన్ని సమర్పించి ప్రశంసలు అందుకున్నారు. హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో నిర్వహించిన జాతీయ సదస్సులో ఆమె పాల్గొని, “పాలసీ టు ప్రాక్టీస్: ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ సోషల్ డెవలప్‌మెంట్ ఔట్‌కమ్స్ ఆఫ్ సెకందరీ స్కూల్ గర్ల్స్ ఇన్ జగిత్యాల్ డిస్ట్రిక్ట్” అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. విద్య, ఆరోగ్యం, సామాజిక అభివృద్ధి రంగాల్లో జగిత్యాల జిల్లాలోని పాఠశాల స్థాయి బాలికల సాధించిన ఫలితాలను విధానాల అమలుతో అనుసంధానిస్తూ ఆమె ఈ పత్రాన్ని రూపొందించారు. జాతీయ సదస్సులో పరిశోధనా పత్రాన్ని సమర్పించిన డాక్టర్ ఎం.జ్యోతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పత్తి సునీత, వైస్ ప్రిన్సిపాల్ వహీదా, ఇతర అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు.

ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తాం







జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3, (ప్రజాజ్యోతి) : ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో (సీహెచ్‌సీ) వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన ముధోల్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సంఖ్య, ప్రతిరోజూ చికిత్స కోసం వస్తున్న రోగుల వివరాలు, వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రక్త పరీక్షల గది, మందుల పంపిణీ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించి, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన వైద్య సేవలు, మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఆసుపత్రి భవనం పాతదైనందున అవసరమైన మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో మార్చురీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఉన్నతాధికారులతో సంప్రదించి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శ్రీలత, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి





జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు నిరంతరం ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ముధోల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన భవంతిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దాని స్థానంలో నూతన అదనపు తరగతుల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించి విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలన్నారు. వారి స్నేహితులెవరైనా బడికి రానట్లయితే, వారిని కూడా తీసుకొని రావాలన్నారు. వారితో లెక్కలు సులభంగా అర్థమయ్యేలా మెలకువలను నేర్పి, కొన్ని లెక్కలు చేయించారు. ఇంగ్లీష్ పదాలను వ్యతిరేక క్రమంలో చదివించారు. విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ మెచ్చుకున్నారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. వారిని అభినందించారు. ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల ప్రతిభపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ శ్రీలత, ఎంపిడిపో లవకుమార్, డిఎల్పిఓ లక్ష్మణ్, సర్పంచ్ షబానా బేగం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాషాయమయమైన నిర్మల్..
బీజేపీ మహా పాదయాత్రకు పోటెత్తిన జనసంద్రం!

- ప్రజాస్వామ్య పరిరక్షణకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, బీజేపీ శ్రేణులు - కాంగ్రెస్, ఇండీ కూటమి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే మహా పాదయాత్ర
- ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం - మోదీ నాయకత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించారు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి





నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3, (ప్రజాజ్యోతి) : నిర్మల్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పాదయాత్రకు ప్రజలు, బీజేపీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. కాషాయ జెండాలతో నిర్మల్ పట్టణం జనసంద్రంగా మారింది. సర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ)పై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా ప్రజలు భారీ సంఖ్యలో ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మన తెలంగాణలో మీ అందరి ఓట్లు దండుకొని రేవంత్ రెడ్డి మూటలు మోస్తున్నాడు. ఆయన పదవి కాపాడుకునేటందుకు ప్రతివారం ఢిల్లీకి మూటలు పంపి, ఢిల్లీలో రెన్యువల్ చేసుకుంటూ ఈరోజు రాహుల్ గాంధీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తా ఉన్నావు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా విస్మరించింది. రూ4,000 పెన్షన్, యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రైతు భరోసా పథకాలను అమలు చేయకుండా మోసం చేశారు. కేవలం తన పదవిని కాపాడుకోవడానికే ఢిల్లీకి మూటలు మోస్తూ, గాంధీ కుటుంబం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారూ

నరేంద్ర మోదీ కోట్లాది మంది ప్రజల గుండెల నుంచి పుట్టిన వ్యక్తి. ఈ కోట్ల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న వ్యక్తి. ప్రజల చేత మూడోసారి ఎన్నుకోబడ్డ ఒక మహానాయకుడిని ఈరోజు 10 మంది కార్పొరేట్‌లు ఏం చేస్తారు? అని అన్నారు. ఈ మహా పాదయాత్ర ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సునీల్ బన్సల్ ,బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్. రామచందర్ రావు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఇన్‌చార్జి బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి, అభయ్ పాటిల్ బీజేపీ తెలంగాణ రాష్ట్ర సహ ఇన్‌చార్జి, రేఖా శర్మ బీజేపీ తెలంగాణ రాష్ట్ర సహ ఇన్ చార్జి, ఈటల రాజేందర్ పార్లమెంట్ సభ్యులు, గోడం నగేష్ ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు, మల్కా కొమరయ్య శాసన మండలి సభ్యులు అంజిరెడ్డి శాసన మండలి సభ్యులు ,రామారావు పటేల్ ముధోల్ ఎమ్మెల్యే, పాయల్ శంకర్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే, రాకేష్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే, ధన్‌పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ ఎమ్మెల్యే, పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్ ఎమ్మెల్యే బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, తదితర బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీ రహదారికి అడ్డంకులు తొలగింపు

- ప్రజా సౌకర్యమే లక్ష్యంగా సర్పంచ్, ఉప సర్పంచ్ చొరవ
- తుమ్మ చెట్లు, మొక్కలు తొలగించి రాకపోకలకు మార్గం సుగమం

ఆసిఫాబాద్ నవంబర్ 3 ప్రజా జ్యోతి : కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలం లోని ఖమన గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో రహదారి ఇరుకుగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారికి ఇరువైపులా తుమ్మ చెట్లు, ఇతర మొక్కలు పెరిగి రాకపోకలకు ఆటంకంగా మారాయి. ముఖ్యంగా వాహనదారులు, కాలనీవాసులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ గేడం సునీత, ఉప సర్పంచ్ లోబడే లాహు కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వారి ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా అడ్డుగా ఉన్న తుమ్మ చెట్ల కొమ్మలు, మొక్కలను తొలగించే పనులు చేపట్టారు. రహదారిని శుభ్రం చేయించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

గ్రామంలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు సర్పంచ్, ఉప సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీ రహదారిపై అడ్డంకులు తొలగించడంతో రాకపోకలకు మార్గం సుగమం కావడంపై కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సర్పంచ్, ఉప సర్పంచ్‌కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



కార్యకర్తలకు కొండంత అండగా ఆత్రం సుగుణక్క

చలో ఢిల్లీలో కార్యకర్తల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ
పార్టీ బాధ్యతలతోపాటు కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం
సుగుణక్క ఆప్యాయతపై కాంగ్రెస్ శ్రేణుల అభినందనలు



ఆసిఫాబాద్ నవంబర్ 3 ప్రజా జ్యోతి : ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ‘చలో ఢిల్లీ–ఓట్ బచావో, దేశ్ బచావో’ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆసిఫాబాద్ జిల్లా నుంచి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అండగా నిలిచారు. జిల్లా నుంచి ఢిల్లీ వరకు సాగిన పర్యటనలో కార్యకర్తల బాగోగులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఢిల్లీలో కార్యక్రమం జరుగుతున్న సమయంలోనూ కార్యకర్తలతోనే ఉంటూ వారి అవసరాలను తెలుసుకున్నారు. ఎవరికైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి చొరవ చూపారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణతోపాటు కార్యకర్తల సౌకర్యాలకు ప్రాధాన్యతనిస్తూ వారిలో భరోసా నింపారు. పార్టీ బాధ్యతలను నిర్వర్తిస్తూనే కార్యకర్తల సంక్షేమాన్ని పట్టించుకోవడం నాయకత్వానికి నిదర్శనమని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నాయి. పార్టీకి కార్యకర్తలే పునాది అని, వారి కష్టసుఖాల్లో నాయకత్వం తోడుగా ఉండాలనే భావనతో ఆత్రం సుగుణక్క వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా వాంకిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల క్రిష్ణ కార్యకర్తల తరపున ఆత్రం సుగుణక్కకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యకర్తల పట్ల ఆమె చూపిన ఆప్యాయత, శ్రద్ధ అభినందనీయమని పేర్కొన్నారు.

గ్రామీణ విద్యార్థులకు చేయూత..

పవార్ గూడలో ఉచిత ట్యూషన్లకు శ్రీకారం.



జైనూర్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : జైనూర్ మండలం పవర్‌గూడ గ్రామంలో యూత్ ఫర్ సేవ, ఏకలవ్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా ఉచిత ట్యూషన్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తొడసం రాజేందర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధితో పాటు గ్రామాభివృద్ధి కూడా సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల ఉచితంగా బోధన అందించేందుకు ముందుకొచ్చిన యూత్ ఫర్ సేవ, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తొడసం రాజేందర్‌తో పాటు గ్రామస్తులు, పెద్దలు, పటేల్‌లు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పలువురు అభిప్రాయపడ్డారు.

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించిన పోలీసులు



బెజ్జూర్ నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపన్‌పేట్ గ్రామంలో మంగళవారం ఎస్ఐ కె. రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాపై పోలీసులు దాడులు నిర్వహించగా సుమారు 5 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు మరియు 100 లీటర్ల బెల్లం పానకంను (బెల్లం మిశ్రమం) ధ్వంసం చేశారు.ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని లింకులను క్లిక్ చేయకూడదని, ఓటీపిలు, బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అదేవిధంగా మోటార్ వెహికల్ చట్టం నిబంధనలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు పోలీసులకు సహకరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

కాంగ్రెస్ కండువా కప్పి నివాళులు



జన్నారం, నవంబర్ 3 ప్రజా జ్యోతి : మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోత్కూరి నర్సా గౌడ్(75)మంగళవారం మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ ఘన నివాళులర్పించింది.ఆయన మృతదేహానికి పార్టీ కండువా కప్పి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నర్సా గౌడ్ ఎంతో కృషి చేశారని,ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.మంగళవారం రోజున అంత్యక్రియలు నిర్వహించగా ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ముజాఫర్ అలీ ఖాన్, గ్రామసర్పంచ్ సక్రు నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు పోడేటి మల్లేష్ గౌడ్,ఉపాధ్యక్షుడు సత్తయ్య,మాజీ ఎంపీటీసీలు శేషారావు, , పోష గౌడ్ పార్టీ నాయకులు బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జయరాని పాఠశాలలో అగ్నిప్రమాదాలపై అవగాహన



జన్నారం, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : జన్నారం మండల అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జయరాని పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోజున అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చర్యలు, అత్యవసర సమయంలో ఎలా స్పందించాలి, అగ్నిమాపక పరికరాల వినియోగం, 101 నంబర్‌కు సమాచారం అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వంటగదిలో, పాఠశాలలో, ఇంట్లో అగ్ని ప్రమాదాల నివారణకు పాటించాల్సిన భద్రతా నియమాలను వివరించారు. అగ్నిప్రమాదాల సమయంలో భయపడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల మధుసూదన్,అగ్నిమాపక సిబ్బంది రవీందర్ రెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్, లక్ష్మీ సాయి భువనచంద్ర, టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మఖ్తల్ నియోజకవర్గంలో 2200 కోట్ల అభివృద్ధి పనులు

-పుట్టిన గడ్డకు మేలు చేయాలన్నది నా సంకల్పం:మంత్రి వాకిటి శ్రీహరి
-మఖ్తల్ మండలంలోని 39 గ్రామాల సమస్యలపై మంత్రి సమీక్ష

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 03 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మఖ్తల్ మండలంలోని 39 గ్రామాల వారీగా మఖ్తల్ క్యాంపు కార్యాలయంలో సర్పంచ్‌లు, ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామానికి 20 నుంచి 30 నిమిషాల సమయం కేటాయించి, ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కూలంకషంగా చర్చించారు. గ్రామాల వారీగా సమస్యలను స్వయంగా నోట్ చేసుకున్న మంత్రి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని ప్రతి గ్రామానికి సంబంధించిన సమస్యలను విడివిడిగా గుర్తించి, ప్రజాప్రతినిధులతో ఇంత సమగ్రంగా సమీక్షించే కార్యక్రమం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. తెలివి ఉండి, విషయం తెలిసి ఉన్నవారు నోరు మూసుకొని ఉంటే అన్యాయం రాజ్యమేలుతుందని, ప్రస్తుతం మక్తల్ లో జరుగుతున్న అభివృద్ధిపై నాయకులు గళం విప్పాలని సూచించారు. తాను ఈ గడ్డపైనే పుట్టానని, పుట్టిన నేలకు మేలు చేయాలన్నదే తన సంకల్పమని స్పష్టం చేశారు. మక్తల్ నియోజకవర్గంలో ప్రస్తుతం సుమారు 2,200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఇన్నేళ్లుగా జరగని అభివృద్ధి ఇప్పుడు పెద్ద ఎత్తున జరుగుతున్నందుకు సంతోషపడాలో ఇన్నాళ్లు ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని బాధపడాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఒకప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మక్తల్ ప్రాంతం నేడు తన రూపురేఖలను మార్చుకుంటూ ప్రగతి పథంలో దూసుకెళ్తోందని స్పష్టం చేశారు.<మక్తల్ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కీలక పనులను మంత్రి వివరించారు. మక్తల్ నియోజకవర్గంలో రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు 500 కోట్లతో బీటీ రహదారులను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని గ్రామాలన్నింటిలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మక్తల్ పట్టణంలో ఆధునిక వైద్య సదుపాయాలతో 80 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టినట్లు, అది ఈ సంక్రాంతి లోపు ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి తెలిపారు. క్రీడాకారుల ప్రతిభకు వేదిక కల్పించేందుకు 26 కోట్లతో ఆధునిక స్టేడియం నిర్మిస్తున్నామన్నారు. మక్తల్–నారాయణపేట నాలుగు లేన్ల రహదారికి 237 కోట్లతో ప్రభుత్వం నిధులు మంజూరు చేయడమే కాకుండా టెండర్ల ప్రక్రియను కూడా పూర్తి చేసిందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. భూత్పూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన గ్రామాలకు బదులుగా ఆధునిక హంగులతో నూతన పునరావాస గ్రామాలను నిర్మిస్తున్నామని తెలిపారు. అనుగొండకు 50 కోట్లు, అంకెన్‌పల్లికి 28 కోట్లు, దాదన్‌పల్లికి 30 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించిందని వివరించారు. చిట్యాల–గజరందొడ్డి బ్యారేజీ కమ్ బ్రిడ్జి, కాట్రేవుపల్లి బ్రిడ్జితో పాటు పలు ప్రాంతాల్లో వంతెనల నిర్మాణానికి చర్యలు చేపట్టామని , ఇందులో కొన్ని పూర్తయ్యి అందుబాటులోకి వచ్చాయని మంత్రి గుర్తు చేశారు. గతంలో మక్తల్ లో విద్యారంగ అభివృద్ధి కుంటుపడిందని, డిగ్రీ కళాశాల లేక ఇంటర్మీడియట్‌తోనే చదువు ఆపేసిన ఎంతోమంది విద్యార్థులకు ఇప్పుడు మక్తల్‌లో డిగ్రీ కళాశాల అందుబాటులోకి రావడంతో ఉన్నత విద్యను కొనసాగించే అవకాశం లభించిందన్నారు.విదేశీ విద్యకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్య తో నియోజకవర్గానికి చెందిన 64 మంది విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు



ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ద్వారా నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించామన్నారు. గతంలో నారాయణపేటకు వెళ్లాల్సిన కోర్టు సేవలు ఇప్పుడు మక్తల్‌కే అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొంటూ, ఇది ప్రాంత అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు అని మంత్రి వివరించారు. అభివృద్ధిపై విమర్శలు కాదు..వాస్తవాలు తెలుసుకోవాలి మఖ్తల్–నారాయణపేట నాలుగు లేన్ల రహదారికి ఇప్పటికే రూ.237 కోట్లు మంజూరై, టెండర్లు కూడా పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. అయినప్పటికీ ప్రతిపక్ష మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రహదారి కోసం పాదయాత్ర చేపట్టడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శించారు. అభివృద్ధి పనుల వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా విమర్శలు చేయడం సరికాదన్నారు. మక్తల్‌లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు జోడెద్దుల్లా సమాంతరంగా కొనసాగుతున్నాయని పేర్కొన్న మంత్రి, వ్యక్తిగత ప్రయోజనాల కంటే సమిష్టి అభివృద్ధికే ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. నేను బాగుండాలి అనుకుంటే సరిపోదు.. మనమంతా బాగుంటేనే నియోజకవర్గం బాగుంటుంది తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతి నాయకుడిపై ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు వాస్తవాలతో సమాధానం చెప్పాలని సూచించారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మక్తల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సంస్థల సంఘం అధ్యక్షుడు కలాల్ రాజేందర్ గౌడ్, మఖ్తల్ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బి.రవికుమార్ అన్ని గ్రామాల సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించిన టీఎస్ఎస్ కళాబృందం

మద్దెలబండ,పెద్దతండాలో నీటి సంరక్షణ,విద్యుత్ పొదుపు,పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

మద్దకల్ నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):<
జోగులాంబ గద్వాల జిల్లా మద్దకల్ మండలంలోని మద్దెలబండ పెద్దతండా గ్రామంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు,నీటి సంరక్షణ,పర్యావరణ పరిరక్షణపై టీఎస్ఎస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఐఏఎస్ సూచనలు,సలహాల మేరకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల ప్రకారం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా టీఎస్ఎస్ కళాబృందం కళాకారులు తమ ఆటపాటలు,మాటల ద్వారా ప్రజలకు పలు సూచనలు చేశారు.భూగర్భ జలాలను కాపాడుకోవాలని,నీటిని పొదుపుగా వినియోగించాలని,ప్రతి ఇంటి వద్ద ఇంకుడు



గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.విద్యుత్‌ను వృథా చేయకుండా ఆదా చేయాలని,ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద లేదా గ్రామ పరిసర ప్రాంతాల్లో కనీసం పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.అలాగే పశువులు,గొర్రెలు, బర్రెలు,ఎద్దులు,పక్షులు తదితర మూగజీవాల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో,గ్రామ పరిసర ప్రాంతాల్లో,రైతుల పొలాల వద్ద మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లు,నీటి కుండీలు ఏర్పాటు చేయాలని సూచించారు. పశువులకు అవసరమైన పశుగ్రాసం అందుబాటులో ఉండేలా గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు,రైతులు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.మండల రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, విద్యుత్ శాఖ అధికారులు,పశువైద్యాధికారులు,వైద్యాధికారుల సమన్వయంతో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాన్య నాయక్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు,రైతులు, యువత,ఉపాధి కూలీలు,బంజారా మహిళలు,వృద్ధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.టీఎస్ఎస్ కళాబృందం కళాకారులు మహమ్మద్ హజరత్,రాహుల్,కేశవులు తమ కళాప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

శాంతినగర్ లో జాతీయ పురస్కార గ్రహీతకు సన్మానం

వడ్డేపల్లి,నవంబర్ 3 (ప్రజా జ్యోతి):
దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కాషపోగు జాన్ జాతీయ పురస్కారం అందుకోవడం పట్ల వడ్డేపల్లి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.నెల్లూరు జిల్లాకు చెందిన



ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకటించిన జాతీయ పురస్కారానికి జాన్ ఎంపికయ్యారు.ఈ పురస్కారంతో పాటు మెమెంటోను ఆయన అందుకున్నారు. ఈ నేపథ్యంలో శాంతినగర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన సభలో జర్నలిస్టులు శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించి,మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.దళిత జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ,వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న జాన్ కు ఈ జాతీయ గుర్తింపు దక్కడం గర్వకారణమని జర్నలిస్టులు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో కోయిల్దిన్నె శేఖర్, జర్నలిస్టులు శాంతిరాజు, బుచ్చన్న, మధు, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

22వ రోజుకు చేరిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సమ్మె

- పోచమ్మ బోనాలతో అమ్మవారికి వినతిపత్రం.. డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

వనపర్తి, నవంబరు 3 (ప్రజాజ్యోతి): <
జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె వనపర్తి జిల్లాలో 22వ రోజుకు చేరింది. మంగళవారం కలెక్టరేట్ పరిధిలో ఎన్‌హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు పోచమ్మ బోనాలతో నిరసన తెలిపారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పోచమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు పరుశురాం మాట్లాడుతూ.. గత 20 ఏళ్లకు పైగా 78 కేడర్లలో విధులు నిర్వహిస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందిస్తున్నారని తెలిపారు. కరోనా, డెంగీ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని పేర్కొన్నారు. బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు, తెలంగాణ డయాగ్నోస్టిక్స్, హైరిస్క్ ప్రసవాల నిర్వహణ తదితర ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్లీవెన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైద్యసేవల అభివృద్ధికి ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల కృషి ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల శాతాన్ని 31 నుంచి 70 శాతానికి పెంచడంలో, మాతృ మరణాల రేటును 25 నుంచి 19కు, శిశు మరణాల రేటును 15 నుంచి 5కు తగ్గించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 2.98 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించడం, టీబీ నిర్మూలనలో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో మూడో స్థానానికి చేర్చడం వంటి విజయాల్లోనూ ఉద్యోగుల సేవలు ఉన్నాయని వివరించారు. డాక్టర్ హరీశ్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 18 ఏళ్లలోపు పిల్లల వరకు గుండె సంబంధిత సమస్యలు, ప్లాస్టిక్ సర్జరీలు, గ్రహణమొర్రి, వంకరపాదం తదితర సమస్యలకు శస్త్రచికిత్సలు చేయించడంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సేవలు కీలకమని పేర్కొన్నారు.
ఎన్‌హెచ్ఎం ప్రధాన డిమాండ్లు ఇవే..
ఎన్‌హెచ్ఎం పరిధిలోని అన్ని కేడర్ల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, క్యాడర్ ఫిక్సేషన్ చేపట్టి 100 శాతం గ్రాస్ శాలరీ అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 60ను తక్షణమే అమలు చేయడంతోపాటు ఏటా 5 శాతం ఇంక్రిమెంట్లు కల్పించాలని కోరారు. 8 శాతం లాయల్టీ బోనస్ అమలు చేసి పెండింగ్ బకాయిలు చెల్లించాలని, జీఓ నంబర్ 1195ను పునఃపరిశీలించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ హరీశ్, కమిటీ సలహాదారు వెంకటకృష్ణారెడ్డి, కోశాధికారి రాఘవేంద్ర, డాక్టర్ మైథిలి, జాయింట్ సెక్రటరీ అనసూయ, మహిళా ఉద్యోగుల వైస్ ప్రెసిడెంట్ సుమిత్ర, రాధిక, జయమ్మ, స్టాఫ్ నర్సులు చరిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారి-44పై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

పోలీస్,జాతీయ రహదారి అథారిటీ అధికారులకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాలు

గద్వాల నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలోని ప్రధాన రహదారి అయిన జాతీయ రహదారి–44పై రోడ్డు ప్రమాదాలను నివారించి,ప్రాణనష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు పోలీస్,జాతీయ రహదారి అథారిటీ అధికారులను మొగిలయ్యతో కలిసి సందర్శించారు.ఇటీవల జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను పోలీస్ అధికారులు ఎస్పీకి వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,జిల్లాలో అత్యంత రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో,ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న సర్వీస్ రోడ్ల పక్కన ఉన్న సైడ్ బ్యారియర్లకు రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారిపై వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపి ఉంచకుండా హైవే పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల





ఆదేశించారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అవసరమైన మార్పులు,చేర్పులు చేపట్టి వాహనదారుల భద్రతకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.మంగళవారం జిల్లా ఎస్పీ జాతీయ రహదారి–44ను సందర్శించారు.బీచుపల్లి నుంచి అలంపూర్ టోల్‌గేట్ వరకు రహదారిని పరిశీలించి,తరచూ ప్రమాదాలు జరుగుతున్న హాట్‌స్పాట్‌లను డీఎస్పీ సూచించారు.ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అవసరమైన సైన్‌బోర్డులు,లైటింగ్ ఏర్పాటు చేయాలని,రహదారిపై ఉన్న లోపాలను గుర్తించి తగిన మరమ్మతులు,మార్పులు చేపట్టాలని హైవే అధికారులకు సూచించారు. అవసరమైన చోట వేగ నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రస్తుతం జాతీయ రహదారిపై నివారణకు పోలీస్ శాఖ,జాతీయ రహదారి అథారిటీ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అలంపూర్,శాంతినగర్ సీఐలు ప్రదీప్,శంకర్,ఎస్సైలు రవి,తరుణ్ కుమార్, స్వాతి,సురేష్,హైవే ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీధర్,ఇంజనీర్లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెడికల్ షాపులపై డ్రగ్స్ వింగ్ కొరడా!

- మెడికల్ షాపులపై డ్రగ్స్ వింగ్ అధికారుల తనిఖీలు
- మెడికల్ షాపుల్లో రికార్డుల తనిఖీ
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: అధికారులు

వనపర్తి, నవంబరు 3 (ప్రజాజ్యోతి):
పట్టణంలోని వివిధ ఆసుపత్రులకు అనుబంధంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులపై TG SAFE–డ్రగ్స్ వింగ్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ అంజుమ్ అబిద అధ్వర్యంలో చేపట్టిన ఈ తనిఖీల్లో ఔషధాల విక్రయ నిబంధనల అమలును పరిశీలించారు. మెడికల్ షాపుల్లో రిజిస్టర్డ్ ఫార్మసిస్టులు అందుబాటులో ఉన్నారా, ఔషధాల కొనుగోలు, విక్రయ రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా, షెడ్యూల్ H1 మందుల విక్రయ వివరాలు నమోదు చేస్తున్నారా, గడువు ముగిసిన మందులను విక్రయానికి ఉంచుతున్నారా అనే అంశాలను తనిఖీ చేశారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ ప్రకారం మందులు విక్రయిస్తున్నారా, అవసరమైన అనుమతులు, రిజిస్టర్లు ఔషధాలు అందించడమే లక్ష్యమని, మెడికల్ షాపుల నిర్వాహకులు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల్లో అసిస్టెంట్ డైరెక్టర్లు డి. సరిత



ఉన్నాయా అనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన మెడికల్ షాపుల యాజమాన్యాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, వివరణల అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన (మహబూబ్‌నగర్), జి. ప్రసాద్ (రంగారెడ్డి), వనపర్తి జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ రష్మితో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన పలువురు డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు స్పష్టం చేశారు.

భూ భారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

- భూదాన్ భూముల గుర్తింపు, రీసర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, నవంబరు 3 (ప్రజాజ్యోతి):
భూ భారతి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. అలాగే భూదాన్ భూములను గుర్తించి, వాటి వివరాలను పోర్టల్‌లో నమోదు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. మంగళవారం



రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) లోకేష్ కుమార్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి పెండింగ్ దరఖాస్తులు, భూదాన్ భూముల గుర్తింపు, భూముల రీసర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారులతో మాట్లాడిన అదనపు కలెక్టర్.. పెండింగ్ దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా త్వరగా పరిష్కరించాలని, భూదాన్ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం వేగవంతం చేసి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, డీఆర్వో రామ్‌రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్వే ఏడీ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భూ వివాదాల పరిష్కారానికే రీ సర్వే.. పారదర్శకంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలి.. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల నవంబర్ 03(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు భూ వివాదాల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ రీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.రీ సర్వే పనులను నిబంధనల ప్రకారం,పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని





అధికారులకు సూచించారు.మంగళవారం మానవపాడు మండలం జల్లాపురం గ్రామ శివారులో జరుగుతున్న రీ సర్వే పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సర్వే సమయంలో భూముల హద్దుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రైతుల పొలాల సర్వేను పక్క పొలాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,ఇరుపక్షాల సమక్షంలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు.గ్రామ సర్పంచులు సర్వే పనులకు సహకరించాలని,ప్రజలకు ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని తెలిపారు.లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సమీప పొలాల రైతులతో కలెక్టర్ మాట్లాడి పలు అంశాలపై సూచనలు చేశారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్న నేపథ్యంలో రబీ సీజన్‌లో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలోని రిజర్వాయర్లలో పరిమితంగా నీటి నిల్వలు ఉన్నందున,వాటిని వచ్చే వర్షాకాలం వరకు తాగునీటి అవసరాల కోసం వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. పంటల సాగుకు సాగునీటిని విడుదల చేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. రైతులు తమ బోర్లు,బావుల్లో నీటి లభ్యతను బట్టి మాత్రమే పంటలు సాగు చేయాలని,నీటి వసతి లేని రైతులు పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు.పాడి పరిశ్రమపై కూడా దృష్టి సారిస్తే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.
ఆర్డీఎస్ కాలువను పరిశీలించిన కలెక్టర్..
కాలువలో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని తెలిపారు.తుంగభద్ర నీటిపై ఆధారపడి పంటలు సాగు చేస్తే రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.రైతులు,వ్యవసాయ కూలీలు ఉపాధి పనులు లేవని నిరుత్సాహపడకుండా ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఒక్కో గ్రామ పంచాయతీలో సుమారు రూ.కోటి విలువైన ఉపాధి పనులు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు.విబిజి రాంజీ పథకంలోని జలసిరి కార్యక్రమం ద్వారా పంట కుంటలు,ఇంకుడు గుంతలు తదితర జల సంరక్షణ పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని అధికారులకు సూచించారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా కాలువల వెంట పెరిగిన ముళ్ల పొదలను తొలగించడంతోపాటు డిస్ట్రిబ్యూటరీ,ఫీడర్ ఛానళ్లలో పూడికతీత పనులు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొని కూలీలు ఆర్థికంగా లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ నందిని,సర్వే ఏడీ నూకరాజు,తహసీల్దార్ మన్సూర్ అలీ సిద్ధికి,డిప్యూటీ తహసీల్దార్ రాములు,ఆర్ఐ గురురాజు,సర్వేయర్ ఇలాయత్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుండి ఆశాలు నిరవధిక సమ్మె

- మెడికల్ ఆఫీసర్లకు సమ్మె నోటీసులు
- బిఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



నర్సంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : నర్సంపేట ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించకుంటే డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తరని బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. నర్సంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బాంజీపేట మెడికల్ ఆఫీసర్లకు ఆశలతో కలిసి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్ వేతనంగా 18 వేల రూపాయలు ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి మాట తప్పిందని పలుమార్లు ప్రభుత్వానికి తమ సమస్యల పరిష్కరించాలని విన్నవిచ్చిన చెవిటి వాడి ముందు శంఖం ఊదిన చందంగా ఉందని అందుకే డిసెంబర్ 15 నా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశ లు తాము చేస్తున్న విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ అధ్యక్షురాలు సంధ్య బాంజీపేట పీహెచ్సి అధ్యక్షురాలు సునీత నాయకులు లలిత రమ సరోజన లత విజయ తదితరులు పాల్గొన్నారు

యాసంగిలో ఆరుతడి పంటలకే ప్రాధాన్యం ఇవ్వాలి

- సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ



దామెర, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : యాసంగి పంట కాలంలో ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని పరకాల సహాయ వ్యవసాయ సంచాలకులు అవినాష్ వర్మ సూచించారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రైతులు ముందస్తు పంట ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో ఆత్మ క్షేత్ర ప్రదర్శనలో భాగంగా పత్తి పంటను అధికారులు సందర్శించారు. పరకాల ఆత్మ చైర్మన్ తోట శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పత్తి పంటలో సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించే విధానాలను రైతులకు వివరించారు. అనంతరం ఊరుగొండ గ్రామంలో ఏడు రకాల సన్న వరి వంగడాల ప్రోత్సాహంలో భాగంగా సాగు చేస్తున్న కె.ఎన్.ఎం.-7715 వరి క్షేత్ర ప్రదర్శనను పరిశీలించారు. కేత్ బచావో అభియాన్‌లో భాగంగా యాసంగి సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఆరుతడి పంటల సాగుతోనే నీటి పొదుపు : ఎల్‌నినో ప్రభావం కారణంగా రాబోయే యాసంగిలో తీవ్ర నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. నీటి లభ్యత తగ్గడంతో విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలోనూ లోటు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు దూరంగా ఉండి, పూర్తిగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

పంట అవశేషాలను కాల్చవద్దు : ప్రస్తుత వర్షాకాలంలో సాగు చేసిన పంటల అవశేషాలను కాల్చవద్దని అధికారులు రైతులకు సూచించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు భూమిలోని పోషకాలు, పంటల ఎదుగుదలకు అవసరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా సేంద్రియ కర్బన శాతాన్ని పెంచుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆత్మ చైర్మన్ తోట శంకర్, మండల వ్యవసాయ అధికారి అల్లే రాకేష్, ఒగ్లాపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, ఊరుగొండ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, ముత్యాలపల్లె, ఊరుగొండ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల పాత్ర కీలకం

- జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ శివకోటి యాదవ్

నర్సంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు శివకోటి యాదవ్ ఆధ్వర్యంలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట డివిజన్ లోని మహేశ్వరంలో ఉన్న విద్యాసంస్థ అయిన శివాని పబ్లిక్ స్కూల్లో జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని వివరిస్తూ,ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ ఉపాధ్యాయ పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శివాని పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ గిరగాని రాహుల్, ప్రిన్సిపల్ మొలుగూరి సురేందర్,ఉపాధ్యాయ బృందం జనసేన నాయకులు గంగుల రంజిత్,బొబ్బ పృథ్వీరాజ్,రోడ్డ శ్రీకాంత్,ఎలబోయిన డేవిడ్,షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కేయూలో కాంగ్రెస్ నేతల ఆత్మీయ సమావేశం

- కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా సర్వోత్తం రెడ్డిని గెలిపించాలి





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి, విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. యూనివర్సిటీకి అవసరమైన నిధులు, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి పట్టభద్రులు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.



కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..

సర్వోత్తం రెడ్డి ఉన్నత విద్యావంతుడని, విద్యారంగంపై మంచి అవగాహన ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించామని, అసెంబ్లీలోనూ యూనివర్సిటీ సమస్యలను ప్రస్తావించామని తెలిపారు. ఈ నెల 19వ తేదీలోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీని సందర్శించే అవకాశం ఉందని, ఆ పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలపై స్పష్టత వస్తుందని చెప్పారు.

ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ.. గత పదేళ్లలో విద్యారంగం ఎదుర్కొన్న నష్టాలను పట్టభద్రులు గుర్తించాలని, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతుగా నిలవాలని కోరారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, ఖాళీ పోస్టుల భర్తీ తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసే క్రమంలో యూనివర్సిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందన్నారు.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. తాను కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థినని, దాని అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కాంట్రాక్టు లెక్చరర్లు, అధ్యాపకులు, విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. యూనివర్సిటీ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించామని, ఈ నెల 19న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా మరిన్ని అంశాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

అనంతరం అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి మాట్లాడుతూ.. కాకతీయ విశ్వవిద్యాలయంలో గోల్డ్ మెడలిస్ట్‌గా విద్యాభ్యాసం పూర్తి చేశానని, అమెరికాలో రెండు మాస్టర్స్ డిగ్రీలు పొందినట్లు తెలిపారు. క్యాపిటల్ వన్ బ్యాంక్‌తోపాటు అమెరికా, కెనడా, లండన్ తదితర ప్రాంతాల్లో కార్పొరేట్ రంగంలో పనిచేసిన అనుభవం ఉందన్నారు. రాజకీయ వ్యవస్థకు, కార్పొరేట్ రంగానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

కాకతీయ విశ్వవిద్యాలయంలో 489 రెగ్యులర్ పోస్టులకు గాను ప్రస్తుతం 77 మంది మాత్రమే పనిచేస్తున్నారని, 332 పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. కాంట్రాక్టు, పార్ట్‌టైమ్ ఉద్యోగులు, గెస్ట్ ఫ్యాకల్టీ సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజాప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత ఉద్యోగులు, విద్యార్థులు, అధ్యాపకులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై స్వతంత్రంగా గళం వినిపిస్తానని, పరిష్కారం కోసం పోరాడుతానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా స్నేహితులు

75 కిలోల బియ్యం అందజేత



దేవరుప్పుల, నవంబర్ 3(ప్రజాజ్యోతి): మండలంలోని పెద్దమడూరు గ్రామానికి చెందిన సింగబోయిన అబ్బాయ్య ఇటీవల మృతి చెందారు.దీంతో విషయం తెలుసుకున్న మృతుడి కుమారుడు వెంకన్నతో పాటు 2010-11 వ బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకున్న యువకులను గ్రామస్తులు అభినందించారు.కార్యక్రమంలో పచ్చిమట్ల సురేష్ వుంగూరి భాస్కర్ ఆంగోత్ సరేష్ చిక్కుల యాకన్న బానోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతువేదికలో రైతులకు ఆర్‌పీఎల్ శిక్షణ



దేవరుప్పుల, నవంబర్ 3(ప్రజాజ్యోతి) : మండల కేంద్రం లోని రైతువేదికలో మంగళవారం ATMA ఆధ్వర్యంలో రైతులకు ఆర్‌పీఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో అనుభవం కలిగిన రైతుల నైపుణ్యాలను గుర్తించి, వాటికి ధ్రువీకరణ పొందే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక సాగు పద్ధతులు, నైపుణ్యాభివృద్ధి, అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలపై అధికారులు వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఎల్ నినో ప్రభావంపై కూడా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ నర్సింహారెడ్డి, మండల వ్యవసాయ అధికారి మనోహిత్ విక్రమ్ రావు, ఉద్యానవన అధికారి రవికాంత్, పశు వైద్యాధికారి శిల్ప, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాజ్, భాస్కర్, సాయికిరణ్, శ్యామల, రిషిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద భక్తుల అవస్థలు

- రోడ్డుపై పేర్చిన పైప్‌లైన్లు - పట్టించుకోని అధికారులు

నర్సంపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : నర్సంపేట శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ముందు రోడ్డుపై అధికారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.ఆలయ ప్రధాన ద్వారం సమీపంలోనే భారీ పైప్‌లైన్లను అడ్డంగా వేసి వదిలేయడంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


ఆలయ ప్రాంగణానికి వెళ్లే దారిలోనే ఈ పైపుల కుప్పలు ఉండటం వల్ల కాలినడకన వచ్చే భక్తులతో పాటు వాహనదారులు తీవ్ర రాకపోకల అంతరాయాన్ని చవిచూస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నిలపడానికి (పార్కింగ్) చోటు లేక తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.రాత్రి సమయంలో సరైన వెలుతురు లేకపోవడంతో చిన్నపిల్లలు, వయోవృద్ధులు పైపుల అంచు తగిలి కిందపడి గాయపడే ప్రమాదం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పనులు పూర్తయ్యే వరకు వేచి చూడకుండా, పైపులను ఇలా నిర్లక్ష్యంగా



రోడ్డుపైనే వదిలేయడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ డ్రైనేజీ,తాగునీటి శాఖ అధికారులు తక్షణమే స్పందించి,రోడ్డుపై అడ్డంగా ఉన్న పైప్‌లైన్లను అక్కడి నుండి తొలగించి, భక్తుల రాకపోకలకు సురక్షితమైన మార్గాన్ని సుగమం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కింద వైద్య ఆరోగ్య, కుటుంబ రక్షణ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వితీయ త్రైమాసిక సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అభివృద్ధి పనులపై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగే విధంగా వైద్యాధికారులు సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రుల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, రోగుల వార్డుల నిర్వహణ, మరుగుదొడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేద రోగులకు మెరుగైన డయాలసిస్ సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా డయాలసిస్ సేవలను మరింత విస్తరించాలని సూచించారు. మాతా శిశు ఆసుపత్రిలో గదుల లభ్యత, ఇతర సేవలకు సంబంధించిన వివరాలను ప్రజలు సులభంగా తెలుసుకునేలా ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించి, అవసరమైన వారు ముందుగానే ఆన్‌లైన్ ద్వారా గదులు బుక్ చేసుకునే విధానాన్ని 15 రోజుల్లోగా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోడ్ల నిర్మాణ పనుల్లో భాగంగా ఫ్లోరింగ్ ఏర్పాటు నాణ్యతతో చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అవసరమైన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, డీఎంహెచ్ఓ వాణిశ్రీ, డీసీహెచ్ఎస్ సంధ్య, వైద్యారోగ్య శాఖ అధికారులు, హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్‌లపై సమీక్ష

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03, (ప్రజాజ్యోతి) : అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల సమగ్ర ప్రాజెక్టు నివేదికల (డీపీఆర్)పై కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. మంగళవారం న్యూఢిల్లీ నుంచి జాయింట్ సెక్రటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమీక్ష జరిగింది. హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో నిర్మించనున్న స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు, ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధి, వరంగల్ బస్‌స్టేషన్, హనుమకొండ చౌరస్తా అభివృద్ధి, బహుళ అంతస్తుల వాహనాల పార్కింగ్ కేంద్రం నిర్మాణానికి సంబంధించిన డీపీఆర్‌లను సమీక్షించారు. ప్రాజెక్టుల వివరాలను కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భవిష్యత్తులో నగరంలో వరద ముప్పును నివారించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం అత్యంత అవసరమని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను సిద్ధం చేశామని తెలిపారు. ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధి, హనుమకొండ చౌరస్తా, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ ప్రాజెక్టుల నివేదికలను కూడా రూపొందించి సమర్పించినట్లు వెల్లడించారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రతిపాదించిన వివిధ ప్రాజెక్టుల డీపీఆర్‌లపై కేంద్ర మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావం కారణంగా తలెత్తే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్, ఎంపీడీవోలు, విద్యుత్, తదితర సంబంధిత అధికారులతో తాగునీటి సరఫరా, నీటి వనరుల లభ్యత, వేసవిలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలు, ముందస్తు జాగ్రత్తలపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి లభ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం అంచనా వేస్తూ, దీర్ఘకాలిక సమస్యలు ఉన్న ఆవాసాల్లో సరఫరా అంతరాయాలను ముందుగానే గుర్తించాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, ఆవాసాల వారీగా క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి, మార్గ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. తాగునీటికి సంబంధించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు పక్కా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, దానికి అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాల్లో సామూహిక తాగునీటి సరఫరా వ్యవస్థ, చేతిపంపులు, మోటార్లు, బహిరంగ బావులు, పైప్‌లైన్ల పనితీరును ముందస్తుగా తనిఖీ చేసి, నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటి నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, నీటి ట్యాంకుల స్థితిగతులను పరిశీలించి, నిరంతరాయంగా తాగునీటి సరఫరా జరిగేలా తక్షణ చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వచ్చే వేసవిలో ఎల్‌నినో పరిస్థితులు, మారుతున్న వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధతలో భాగంగా ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 31వ తేదీ వరకు తాగునీటి సరఫరా మౌలిక సదుపాయాల పనితీరును పూర్తిస్థాయిలో నిర్ధారించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థాని కంగా అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సరైన అంచనాలు రూపొందించాలన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గ్రామీణ ఆవాసాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థతో పాటు సామూహిక తాగునీటి సరఫరా వ్యవస్థ నుంచి శుద్ధి చేసిన నీటిని ప్రజలకు అందించే వరకు అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డ్రైవ్ నిర్వహణకు మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేసి, గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు క్షేత్రస్థాయిలో అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పాడైన బోర్లకు మరమ్మతులు చేపట్టాలని, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. పైప్‌లైన్లలో లీకేజీలను అరికట్టి, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నీటి ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మరమ్మతులు అవసరమైన ట్యాంకులకు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి ట్యాంకుల్లో క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని, అవసరమైనప్పుడు వినియోగించేందుకు నీటి ట్యాంకర్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించా లని సూచించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై అధికారులు క్రమం తప్పకుండా స్పందించాలని, ఆవాసాల్లోని ఇంట్రా విలేజ్ పైప్‌లైన్లలో లీకేజీలను గుర్తించి, సరిచేయాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ, రాబోయే వేసవిలో నిరంతరా యంగా విద్యుత్ సరఫరా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. కొత్త బోర్ల తవ్వకాలకు అనుమతులు ఇవ్వవద్దని, నీటి వృథాను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో బలరామ రావు, మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ రెడ్డి, మిషన్ భగీరథ (గ్రిడ్) ఈఈ సూర్య, డీపీఓ వెంకట్ రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ డిటోనేటర్ కంపెనీలో భారీ పేలుడు

- బ్లాస్టింగ్ దాటికి చల్ల చెదురైన భవన భాగాలు నలుగురికి గాయాలు
- ముగ్గురిని హైదరాబాద్కు తరలించగా, మరొకరికి కామినేని ఆసుపత్రిలో చికిత్స
- ఒకరి పరిస్థితి విషమం మరో ముగ్గురికి గాయాలు
- ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై విచారణ

నార్కట్ పల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి ఐడియల్ కంపెనీలో బ్లాస్టింగ్ ప్రమాదం జరిగింది. బ్లాస్టింగ్ దాటికి చెల్లాచెదరైన భవనాలు ముక్కలు ముక్కలుగా ఎగిరిపడ్డాయి. ఈ పేలుడు ఘటనలో



నలుగురు కార్మికులు గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమం కావునట్లు సమాచారం. ఘటన లో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రతాప్ కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అదేవిధంగా ఈశ్వర్ ప్రధాన్ ఉత్తమ్ కుంభీర్ స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున సుమారుగా 6 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అదేవిధంగా కంపెనీలో కార్మికులు ఒక్కసారిగా భారీ శబ్దానికి భయాందోళనలకు గురై కంపెనీ నుండి పరుగులు తీసినట్లు సమాచారం. హెచ్ఎం ఎక్స్ పౌడర్ ఫీలింగ్ క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. స్థానిక రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను సేకరించారు.

పంటల వైవిధ్యీకరణతోనే అధిక దిగుబడులు

పాత్లావత్ తండాలో రైతులకు అవగాహన

కొండమల్లేపల్లి, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):
యాసంగి సాగులో రైతులు పంటల వైవిధ్యీకరణను అనుసరించాలని దేవరకొండ ఏడీఏ శ్రీలక్షి సూచించారు. మండలంలోని పాత్లావత్ తండాలో వ్యవసాయ శాఖ



ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు వరి సాగుకే పరిమితం కాకుండా శనగ, పెసర, మినుము, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. భూమి స్వభావం, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పంటల మార్పిడి ద్వారా భూసారం కాపాడుకోవడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు. ఆధునిక సాగు పద్ధతులను పాటిస్తూ వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి మండల వ్యవసాయ అధికారి అధ్యక్షత వహించగా, వ్యవసాయ విస్తరణ అధికారి, పాత్లావత్ తండా రైతులు పాల్గొన్నారు.

టీజీఈఆర్సీ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డితో కలిసి హాజరు

దేవరకొండ, నవంబర్ 03, (ప్రజా జ్యోతి) :
తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనలపై నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ





కార్యక్రమంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనలపై తన అభిప్రాయాలను, వాదనలను విద్యుత్ నియంత్రణ మండలి ప్రతినిధుల ముందు వినిపించారు.సింగరేణి స్టేజ్-2 ప్రాజెక్టు నుంచి 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కొనుగోలు ప్రతిపాదన, పునరుత్పాదక ఇంధన విద్యుత్ కొనుగోలు టెండర్లు, పవన విద్యుత్ సేకరణ, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థతో కూడిన సౌర విద్యుత్ ప్రాజెక్టులు తదితర అంశాలపై టీజీఈఆర్సీ ప్రజల అభిప్రాయాలను స్వీకరించింది.
రాష్ట్ర భవిష్యత్ విద్యుత్ అవసరాలు, విద్యుత్ కొనుగోలు విధానాలు, గ్రిడ్ నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ బహిరంగ విచారణలో చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రజాభిప్రాయాలను మండలి పరిగణనలోకి తీసుకుంది.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో క్రాంతి నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి సుదగాని సాగర్ దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మంగళగిరి రాజు , భాను చందు అనురాధ ప్రశాంతి , నిర్వాహకులు శ్రీనివాస్ పద్మ, మహాలక్షి రాజేష్ తదితరులు పాల్గొన్నారు



సన్న బియ్యాన్ని విక్రయించవద్దు.. ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి!

అక్రమంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

దేవరకొండ, నవంబర్ 03, (ప్రజా జ్యోతి) :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ఇతరులకు విక్రయించకుండా తమ కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.పేద, మధ్యతర గతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులు తమకు అందుతున్న సన్న బియ్యాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోకుండా ఇతరులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకం అసలు లక్ష్యం దెబ్బతినడంతో పాటు, భవిష్యత్తులో అర్హులైన పేదలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, వ్యవసాయ దిగుబడులపై ప్రభావం పడవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆహార ధాన్యాల విలువను గుర్తించి, ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
మరోవైపు, రేషన్ సన్న బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్కు తరలించడం, ఇతర వ్యాపార అవసరాలకు మళ్లించడం వంటి చర్యలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు, పోలీసులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. నిత్యావసర వస్తువుల చట్టం–1955, ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు–2015 నిబంధనల ప్రకారం రేషన్ బియ్యం అక్రమ మళ్లింపు, నిల్వలు, పంపిణీలో అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. కావున మండల ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోను విక్రయించకుండా తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలి. ప్రజల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా, నిరంతరాయంగా కొనసాగుతాయని ప్రతి ఒక్కరూ గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

అకాల మరణం చెందిన రెండు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్ నాయక్

అంగోతు రమేష్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం.. లాలు నాయక్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత
మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా

దేవరకొండ, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :
దేవరకొండ మండల పరిధిలోని రెండు తండాలకు చెందిన అంగోతు రమేష్, నేనావత్ లాలు నాయక్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ తీవ్ర





దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన ఆయా తండాల్లోని మృతుల నివాసాలకు చేరుకుని పార్థివదేహాలకు నివాళులర్పించడంతో పాటు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మొదట దేవరకొండ మండలం అంగోతు కేశ్యా తండాకు చెందిన అంగోతు రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన కిషన్ నాయక్, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కుటుంబ అవసరాలు, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.అనంతరం కర్నాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంగ్యా తండాకు చేరుకుని నేనావత్ లాలు నాయక్ (తండ్రి: నేనావత్ వెన్యా నాయక్) పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.
బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు.
ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మానవతా ధర్మమని, బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని, భవిష్యత్తులోనూ వారికి వ్యక్తిగతంగా, పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా తండాల ప్రజలు పాల్గొన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కిషన్ నాయక్ ఆకాంక్షించారు.

ఇక మిగిలింది మూడు రోజులే...

పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):
నూతన పట్టభద్రుల ఓటు నమోదుకు ఇక మిగిలింది మూడు రోజులేనని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రున్ని ఓటరుగా నమోదు చేయాలని





మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులను కోరారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే ఆధ్వర్యం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ పై నియోజకవర్గంలోని సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వీడియో కాల్ ద్వారా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత★ గారు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు... ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, రాబోయే మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. .. అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు సాధించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు మంత్రులచే శంకుస్థాపన :- ఈ నెల 6 న మిర్యాలగూడ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ , నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొంలేటి శ్రీనివాస్ రెడ్డి లు పర్యటించనున్నారని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు. రాబోయే రెండేళ్లలో మిర్యాలగూడ నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధికార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, ప్రజాప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెరువు శిఖంలో అక్రమ నిర్మాణం..

600 మంది మత్స్యకారుల ఉపాధికి ముప్పు!
నోటీసులు జారీ చేసినా నిలిచిపోని నిర్మాణ పనులు..
అధికారుల తీరుపై మత్స్యకారుల ఆగ్రహం
చెరువు భూములను పరిరక్షించాలి..
లేదంటే ఆందోళన, ధర్నా
మత్స్యకార సంఘం అధ్యక్షుడు శీలం నాగేంద్రబాబు

అనంతగిరి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):
కోదాడ పెద్ద చెరువు పరిధిలోని శిఖం భూమిలో అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారని, దీనివల్ల చెరువుపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 600 మంది మత్స్యకారుల జీవనోపాధికి ముప్పు ఏర్పడుతోందని మత్స్యకార సంఘం అధ్యక్షుడు శీలం నాగేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతగిరి మండలంలోని ఖానాపురం గ్రామ శివారులో ఈ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు. చెరువులపై ఆధారపడి జీవించే మత్స్యకారులకు చేపల వేటే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి పరిస్థితుల్లో చెరువు శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో తమ ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన చెరువు భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణ పనులు

సదరు నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ, ఎన్ఎస్పీ, గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని నాగేంద్రబాబు ఆరోపించారు. అధికారులు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా పనులు నిలిపివేయకుండా గేట్లు మూసివేసి నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. నోటీసులు జారీ చేయడంతోనే బాధ్యత



ముగిసినట్లు భావించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మత్స్యకారుల ఉపాధిని కాపాడాలి

కోదాడ పెద్ద చెరువు శిఖం భూములను పరిరక్షించడంతో పాటు, ఆ చెరువుపై ఆధారపడిన సుమారు 600 మంది మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.
అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోకపోతే మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, ధర్నా చేపడతామని శీలం నాగేంద్రబాబు హెచ్చరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల పాత్ర కీలకం

ఓటరు నమోదుపై డా. సూర్యనారాయణ రెడ్డి అవగాహన

భువనగిరి, నవంబర్ 3(ప్రజాజ్యోతి):
తెలంగాణలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ మేనేజ్మెంట్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త డా. సూర్యనారా





యణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో అధ్యాప కులు మరియు పట్టభ ద్రులతో సమావేశమై ఓటరు నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టభద్రుల సమస్యలు,విద్యావంతుల హక్కులు,ఆకాంక్షలు శాసన మండలిలో ప్రతిబింబించాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన యువత, ఉద్యోగులు,ఉపాధ్యా యులు,నిరుద్యోగ పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల భాగస్వా మ్యంతో ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం కాలయాపన చేస్తే మరో ఉద్యమం తప్పదు

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)
తెలంగాణఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కాలయాపన చేస్తే మరో ఉద్యమ తప్పదని తెలంగాణ ఉద్యమకారుల మండల కో కన్వీనర్, కోశాధికారిలు ఇక్కిరి శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని క్రాంతి నగర్ ఇక్కిరిశ్రీని



వాస్,జంపాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమని కమిటీల పేరుతో కాలయాపన చేయడం నీరుగార్చడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమకారులను తక్కువ చూస్తే తెలంగాణ ఉద్యమకారులు మరో ఉద్యమానికి సన్నద్ధం అవుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు అమర వీరుల త్యాగం ఉద్యమకారుల ధైర్య సాహసాలు వీరోచిత పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం చిందించిందని ప్రభుత్వా నికి గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ఉద్యమకారులు ఏకమై ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు జరగబోయే రెండు ఎమ్మెల్సీ స్థానాలలో మహబూబ్నగర్ నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెడతామని ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానంలో ఉద్యమకారుల ఏకం చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్ర జాన్సన్ మొరిగాడి అశోక్,చెక్క వెంకటేష్,బడుగు జాంగిర్, జింకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దూడల నట్టల నివారణ

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టుంగుటూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ, దూడల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ మందులు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, వీటి వల్ల దూడలు ఆరోగ్యంగా ఎదిగి పశుసంపద వృద్ధి చెందుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన మొత్తం 89 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపల్లి అక్షయ , గ్రామ కార్యదర్శి నరేందర్ , పశువైద్యాధికారి డా. యాకూబ్, నరసింహ , గోపాలమిత్రలు సుధాకర్, శ్రీకాంత్, గోపి, మరియు గ్రామ రైతులు, పశుపోషకులు పాలుగొన్నారు .



బోధన్ మండలం ఎరాజ్‌పల్లి

గ్రామంలో భూ భారతి రీ సర్వేపై గ్రామసభ



బోధన్ ప్రజా జ్యోతి ప్రతినిధి: బోధన్ మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రీ సర్వే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో బోధన్ ఆర్డీఓ శ్రీమతి యం. విజయకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు రైతులకు భూ భారతి రీ సర్వే కార్యక్రమం అమలు విధానం, శాటిలైట్ సర్వే ప్రక్రియ, అధునాతన క్వార్ట్జ్ రోవర్ సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే భూముల సర్వే ఏ విధంగా నిర్వహిస్తారు, సర్వే పూర్తయిన అనంతరం భూ రికార్డుల్లో వివరాలు ఎలా నమోదు చేస్తారు, రైతులు తమ అభ్యంతరాలు, అభ్యర్థనలు ఎలా తెలియజేయాలి అనే అంశాలపై భూ భారతి చట్టంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం అవగాహన కల్పించారు.భూ రికార్డుల్లో పారదర్శకత, భూముల హద్దుల నిర్ధారణ, రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలా రీ సర్వే ప్రక్రియపై అధికారులు రైతులకు వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో బోధన ఆర్డీఓ విజయకుమారితో పాటు ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, బోధన్ తహశీల్దార్, బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ డీఐఓలు, గ్రామ సర్పంచ్, పీఏసీఎస్ చైర్మన్, ఉప సర్పంచ్, మండల సర్వేయర్, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, గ్రామ పెద్దలు, రైతులు, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్ప ఎత్తిపోతల పథకాన్ని వెంటనే

పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ డిమాండ్



ఇందల్వాయి (ప్రజా జ్యోతి) నవంబర్. 3 ఇందల్వాయి: గుత్ప ఎత్తిపోతల పథకాన్ని వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జక్రాన్‌పల్లి నుంచి గుత్ప ఎత్తిపోతల పథకం పూర్తిచేసి రైతులకు నీరు అందించాలనే డిమాండ్‌తో ఆయన చేపట్టిన పాదయాత్రలో ఇందల్వాయి మండల బీజేపీ ఇన్‌చార్జి అధ్యక్షుడు జిల్లెల్ల శ్రీనివాస్, నాయుడు రాజన్న, నల్లవెల్లి సర్పంచ్ మహేష్, మహేందర్ రాజన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులాచారి దినేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. గుత్ప ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి గుత్ప ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

పాలెం గ్రామంలో పారిశుద్ధ్యం కరువు

- అపరిశుభ్రతతో ప్రజల అవస్థలు పట్టించుకోని అధికారులు





మోర్తాడ్,3 నవంబర్ (ప్రజాజ్యోతి) మండలంలోని పాలెం గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా లోపించిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీంతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించకపోవడంతో దోమలు పెరిగి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, చెత్తను తొలగించి మురుగు కాలువలను శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇప్పటికైనా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కళాశాల విద్యార్థికి అభినందన సభ, శాలువతో సన్మానం



మోర్తాడ్,3 నవంబర్ (ప్రజాజ్యోతి): యువ ఆపదమిత్రా 7 రోజుల ప్రత్యేకశిక్షణను డిచ్పల్లి 7వ, బెటాలియన్ లో విజయవంతంగా తీసుకున్న మోర్తాడ్ డిగ్రీ కళాశాల జాతీయసేవ పథకం(చీూ) వాలీంటీర్ ఖ. ఆదిత్యను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.పెద్దన్న అభినందించారు. ప్రకృతి వైపరిత్యాలు వచ్చినప్పుడు ఎలా స్పందించాలి అనే అంశముపై మాకళాశాల విద్యార్థి శిక్షణ తీసుకోవడం ఎంతో గర్వకారణమని తెలిపారు. వాలెంటీర్లు అందరికి నేర్పించడము జరుగుతుందని తెలియజేసారు . ఈ సందర్భంగా నిర్వహించిన అబినందన సభలో ఆదిత్య కు శాలువతో సన్మానించి, సర్టిఫికేట్, మెమెంటో ప్రదానము చేశారు. ప్రిన్సిపాల్టీ పెద్దన్న మాట్లాడుతూ మోర్తాడ్ కళాశాలలో తృతీయ సంవత్సరం బీకాం చేస్తున్న విద్యార్థి ఆదిత్య ఈ ప్రాంతంలో వైపరీత్యాలు కలిగినప్పుడు ఎంతో అవసరమని అన్నారు. శిక్షణలో భాగంగా మొదటి రోజు సి పి ఆర్, బిఎల్ఎస్, రెండవ రోజు కరెంట్ షాక్ ,మూడవరోజు ప్రయోగాలు సి పి ఆర్, నాలుగో రోజు హరితహారం, ఐదవ రోజు బోటింగ్, ఆరవ రోజు రూపింగ్ ఏడవ రోజు ముగింపు సంస్మృతి, ఈ కార్యక్రమములో కళాశాల వైస్ప్రిన్సిపల్ ణతీ. మర్రిపల్లి భూపతి, ఐ క్యూ ఏ సి కో ఆర్డినేటర్ ణతీ.ఖ. దశరథ, సీనియర్ అధ్యాపకులు చీ. రాజయ్య, ణతీ.ం. రవిందర్ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

- అన్నారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (ప్రజా జ్యోతి) జాతీయ ఫుట్బాల్ టోర్నమెంట్ పోటీలో అన్నారం ఆణిముత్యం విద్యార్థిని ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా అక్టోబర్ 26 నుండి 30 వరకు మేడ్చల్ జిల్లాలోని సన్నవర్ వేదిక్ స్కూల్లోనిర్వహించిన 70 వ ఎస్ జి ఎఫ్ అండర్ 14 గర్ల్స్ విభాగం రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా టీం రెండో స్థానం రావడం జరిగింది. ఇందులో విద్యార్థిని టి.వైష్ణవి ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయింది ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ లతా శ్రీనివాస్, ఉప సర్పంచ్ దయానంద్, పాఠశాల ఉపాధ్యాయులుగ్రామ పెద్దలు విద్యార్థిని అభినందించారు.జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలు జార్ఖండ్ లోని రాంచి లో డిసెంబర్ 11 నుండి 15 వరకు జరిగే పోటీలలో తెలంగాణ జట్టు నుండి పాల్గొనడం జరుగుతుంది.అని వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రయ్య తెలపడం జరిగింది.



భవానీపేట గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమం

ప్రజా జ్యోతి, లింగంపేట్ నవంబర్ 3 లింగంపేట మండలంలోని భవానీపేట గ్రామంలో మంగళవారం లేగదూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగంపేట పశువైద్యాధికారి డాక్టర్ హన జోసెస్ మాట్లాడుతూ, పశువులకు సకాలంలో నట్టల నివారణ మందులు వేయించడం వల్ల వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఎదుగుదల బాగుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల సురేందర్, ఉపసర్పంచ్, ఆస్కుల సాయిలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గోపాలమిత్ర ఎజాజ్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.



దళితుల పైన దౌర్జన్యమా

- దళితులపై దాడులను అరికట్టాలి
- దళితులను పట్టించుకోని ప్రభుత్వం
- నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసైటెంట్‌కు వినతిపత్రం



నర్సాపూర్ 3 నవంబర్ (ప్రజాజ్యోతి) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ తాసిల్దార్ కార్యాలంలోదళిత సంఘాల నాయకులు సీనియర్ అసిస్టెంట్ అనిత కు మంగళవారం నాడు వినతిపత్రం అందజేత జిల్లాలో పండుగల సందర్భంగా దళితులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలని కోరుతూ మెదక్ జిల్లాలో బోనాలు, బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా దళితులపై దాడులు చేసిన వారిని అరెస్ట్ చేయాలని,కులవివక్షత పాటించిన వారిపై చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా దళితులపై దాడుల వ్యతిరేక పోరాట కమిటి విజ్ఞప్తి చేస్తుంది. జిల్లాలోని మనోహరాబాద్ మండలం కోనాయపల్లి,శివ్వంపేట మండలం నవాబ్ పేట్ గ్రామల్లో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా దాడి చేశారు.కుచారం గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొనకుండా కుల వివక్షత పాటించి అవమానించారు.తుప్రాన్ మండలం వెంకటయపల్లి గ్రామంలో బోనాల సందర్భంగా గుడికి దళితులు వెళ్లే దారిని ముసివేశారు.వెల్దుర్తి మండలం ఎదులపల్లి గ్రామంలో దళిత మహిళా సర్పంచ్ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొంటే అడ్డుకుని అడనివ్వలేదు.తుప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో దళిత మహిళలు బతుకమ్మ ఆడినందుకు సాంఘిక బహిష్కరణ చేశారు.హవెలి ఘనపూర్ మండలాల్లో దళితులపై దాడి జరిగింది.పై ఘటనల్లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు అయినా విచారణ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారు.దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతున్నాము.ఈ వినతిపత్రం అందజేతలో మాల మహా నాడు జిల్లా అధ్యక్షులు కాలూరి సంజీవ నర్సాపూర్ మండల్ అధ్యక్షులు గోవు యాదగరి జె మ్ మ్ రాష్ట్ర నాయకులు ఊరట్ల శివ మాల మహా నాడు నాయకులు పాల్గొన్నారు.

మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి: డాక్టర్ కృపా ఏఐజి

- ఐకేపీ కార్యాలయంలో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు







కల్హేర్, నవంబర్ 3, ప్రజాజ్యోతి: మహిళలు రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండటంతో పాటు, వ్యాధి లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. మంగళవారం కల్హేర్ మండల ఐకేపీ కార్యాలయంలో మహిళల కోసం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృపాలి మహిళలకు రొమ్ము క్యాన్సర్ లక్షణాలు, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రొమ్ములో గడ్డలు, ఆకృతిలో మార్పులు, ఇతర అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ జెబా. మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు పైబడిన బాలికలు, యువతులు, మహిళలు తమ శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రొమ్ము క్యాన్సర్‌ను ముందస్తు దశలో గుర్తిస్తే సకాలంలో చికిత్స పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా మొహమాటపడకుండా సమీప ఆసుపత్రుల్లో మహిళా వైద్యులను సంప్రదించి వైద్య సలహాలు పొందాలని సూచించారు. అవగాహన, ముందస్తు పరీక్షలే వ్యాధిని ఎదుర్కోవడంలో కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీపీఎం (ఐబీ) కెన్నడీ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం హెచ్‌డీ వెంకట్, ఏపీఎం వంశీకృష్ణ, సీసీలు కల్పన, బేబీ, రాములు, సమత, రాధిక, వీఓఏలు, వీఓ లీడర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరికి స్వస్తి.. ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

- ఎల్‌నినో ప్రభావంతో నీటి కొరత ముప్పు.. రైతులకు మండల వ్యవసాయ అధికారి వెంకటేశం



కల్హేర్, సెప్టెంబర్ 3, ప్రజాజ్యోతి: యాసంగి సీజన్‌లో వరి పంటకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను రైతులు ఎంపిక చేసుకోవాలని కల్హేర్ మండల వ్యవసాయ అధికారి వి. వెంకటేశం సూచించారు. మండలంలోని మార్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎల్‌నినో ప్రభావం, యాసంగి పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం , వర్షపాతం లోటు కారణంగా భూగర్భ జలమట్టాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అధిక నీటి వినియోగం అవసరమయ్యే వరి సాగును తగ్గించి, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని సూచించారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల శనగ, కుసుమ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయల పంటలను సాగు చేయాలని వివరించారు. భూగర్భ జలాలను సంరక్షించుకోవడంతో పాటు నీటి వినియోగాన్ని పొదుపుగా చేసుకుంటూ పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రైతులు తమ భూముల స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిశీలించి అనువైన ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి. నాగేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆయిల్‌పామ్ ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



సదాశివపేటలో ఏసీబీ దాడి రూ. 20 వేలు లంచం

తీసుకుంటూ దొరికిపోయిన మండల వ్యవసాయ అధికారి





సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో అవినీతి నిరోధక శాఖ అధికారులు భారీ దాడి నిర్వహించారు. ఎరువుల వ్యాపారం నిరాటంకంగా సాగేందుకు లంచం డిమాండ్ చేసిన మండల వ్యవసాయ అధికారి జి. రమేష్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... ఫిర్యాదుదారుడి అల్లుడు నిర్వహిస్తున్న ఫెర్టిలైజర్ షాపును ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వ్యాపారం సాగనిచ్చేందుకు ఏవో రమేష్ మొత్తం రూ. 30,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19న మొదటి విడతగా రూ. 10,000 స్వీకరించారు.మిగతా రూ. 20,000 నగదును మంగళవారం తన కార్యాలయంలో బాధితుడి నుంచి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్ము రూ. 20,000ను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ విధులను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా లంచం డిమాండ్ చేసిన ఏవో రమేష్‌ను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. నిందితుడిని హైదరాబాద్‌లోని రెండవ అదనపు ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

సంగారెడ్డి జిల్లాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య కంది

కేంద్ర కారాగారాన్ని సందర్శించారు



సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: కారాగార సందర్శనలో భాగంగా ఆమె జైలులోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, ఖైదీలకు అందుతున్న ప్రాథమిక సౌకర్యాలు, వైద్య సహాయం, పారిశుద్ధ్యం మరియు తాగునీటి సరఫరాపై ఆరా తీశారు. అనంతరం ఖైదీలతో నేరుగా ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్యదర్శి బి. సౌజన్య... ఖైదీలందరికీ ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. న్యాయపరమైన చిక్కులు లేదా సమస్యలు ఉన్నవారు ధైర్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని సూచించారు. ఖైదీలు తమ సమస్యలను స్వేచ్ఛగా విన్నవించుకోవాలని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఖైదీలలో చట్టంపై అవగాహన పెంపొందించడంతో పాటు, శిక్షాకాలం పూర్తయి విడుదలైన తర్వాత సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని జైలు అధికారులకు ఆమె సూచించారు. ఈ సందర్శన కార్యక్రమంలో జైలు అధికారులు మరియు న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ పనుల్లో అపశ్రుతి... హార్వెస్టర్ కింద పడి రైతు మృతి

• వెల్దుర్తి ఎస్సై కరుణాకర్ రెడ్డి





వెల్దుర్తి,(ప్రజాజ్యోతి)నవంబర్ 03: వరి కోతలతో సందడిగా ఉండాల్సిన వ్యవసాయ క్షేత్రంలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది. హార్వెస్టర్ కింద పడి ఓ కౌలు రైతు ప్రాణాలు కోల్పోయిన హృదయ విదారక ఘటన వెల్దుర్తి మండల పరిధిలోని పెద్దమ్మగడ్డ తాండాలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే, పెద్దమ్మగడ్డ తాండాకు చెందిన లంబాడి శంకర్ నాయక్ (46), గత పదేళ్లుగా కొండాటి అనుమంతరావుకు చెందిన మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. ఈ క్రమంలో తన పొలంలో పండించిన వరి పంటను కోయించేందుకు మంగళవారం ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో గ్రామానికి చెందిన హార్వెస్టర్‌ను పొలానికి తీసుకువచ్చాడు.వరి కోత పనులు కొనసాగుతున్న సమయంలో హార్వెస్టర్ ఆపరేటర్ వాహనాన్ని వెనుకకు తీసుకువెళ్తుండగా ప్రమాదవశాత్తు శంకర్ నాయక్ హార్వెస్టర్ కింద పడిపోయాడు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రైతు మృతితో పెద్దమ్మగడ్డ తాండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య లంబాడి బుజాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్దుర్తి ఎస్ఐ బి. కరుణాకర్ రెడ్డి తెలిపారు.

జలసిరి పనులలో పురోగతి సాధించాలి

• అదనపు కలెక్టర్ నగేష్



నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : వివిజి రామ్ జి పథకం -- 'జలసిరి' పనుల పురోగతి సాధించాలని అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత ఎంపీడీవోలనుఆదేశించారు.కలెక్టరేట్ ప్రజావాణి హాలులో మంగళవారం జిల్లాలోని గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న జలసిరి పనులు ఫారం పాండ్ ఇంకుడు గుంతలు వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం బోర్వెల్ రిఫ్రో సక్చర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,వికసిత భారత్ - గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి మిషన్ హామీ పథకం" పథకం కింద లేబర్ పని దినాలు సంబంధిత అంశాలపై డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య సంబంధిత ఎంపీడీవోలతో. అదనపు కలెక్టర్ నగేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పనులు మంజూరు చేసుకుని నవంబర్ 20 తేదీలోపు గ్రౌండింగ్ చేయాలని అన్నారు. జిల్లాలో 390 కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు పటిష్టంగా పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు18 వేల స్థిర వేతనం నిర్ణయించాలి

• సిఐటియు జిల్లా కోశాధికారి భాస్కర్

• పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్







తొగుట, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): ఆశ వర్కర్లకు స్థిర వేతనాన్ని18 వీలుగా నిర్ణయించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ డిమాండ్ చేశారు. పీఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరుతూ సిద్ధిపేట జిల్లా తొగుట మండల కేంద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కు ఆశా వర్కర్లు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం సిఐటీయు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లు 28 వేల మంది పని చేస్తున్నారని, వీరంతా బడుగు, బలహీన వర్గాలకు సేవలు అందిస్తున్నారని, గర్భిణీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యే విధంగా చూస్తూ తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారనీ తెలిపారు. అంతేకాకుండా సీజనల్ వ్యాధులు,అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఆశ సెంటర్ డ్యూటీలు,ఏఎన్సీ, పిఎన్సి, టార్గెట్స్, ఎన్సిడి ఆన్లైన్ సర్వే, స్నూటమ్ డబ్బాలను మోయడం, ఎగ్జామ్ డ్యూటీలు, డ్రైడే, ఫ్రైడే లెప్రసీ, పల్స్ పోలియో తదితర అనేక పనులు ఉదయం నుండి రాత్రి వరకు చేస్తున్నా ఏ సౌకర్యాలు లేవని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశాలకు వేతనాలను 18 వేలకు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీనిచ్చి ఇప్పటివరకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఆశాలకు18 వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, 50 లక్షల ఇన్సూరెన్స్, 50 వేల మట్టి ఖర్చులను వెంటనే నిర్ణయించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల వరకు చెల్లించాలని. పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని, ఏఎన్ఎం, జిఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే డిసెంబర్ 15 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ సిద్ధిపేట జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ, పుష్పలత, లక్ష్మి, శారద, భాగ్యలక్ష్మి, రాజకళ, శ్వేత, కవిత, సాజిద, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో మగ్దుంపూర్ విద్యార్థిని ప్రతిభ





నంగునూరు నవంబర్ 3(ప్రజా జ్యోతి):- పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో మగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని గంగరబోయిన సాత్విక సత్తా చాటింది. జోనల్ స్థాయి పోటీలలో సంగారెడ్డి, మెదక్ జిల్లాలపై విజయం సాధించి సిద్ధిపేట జట్టు విజేతగా నిలవడంలో సిద్ధిపేట జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన సాత్విక కీలక పాత్ర పోషించింది. అండర్-14 బాలికల జట్టుకు ఎంపికై రాణిస్తున్న సాత్విక వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజు సారథ్యంలో వాలీబాల్ క్రీడలో మెళకువలు నేర్చుకుంది. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచి సిద్ధిపేట జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సాత్వికను, సాత్వికకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు తడకంటి రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్, మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, భైరు సత్తయ్య, దీకొండ గోవర్ధన్, అదిరాల సాయినాథ శర్మ, ముస్మీరు రాజయ్య, అనరాజు స్వప్న తదితరులు అభినందించారు.

కొత్తగా ఆలోచించే వారికే పోటీ ప్రపంచంలో అవకాశాలు

• విద్యార్థుల్లో వ్యవస్థాపక స్ఫూర్తిని నింపిన బీవీఆర్ఐటీ బృందం

• పీఎం శ్రీ పాఠశాలలో 150 మంది విద్యార్థులకు ప్రత్యేక ప్రేరణాత్మక తరగతి





వెల్దుర్తి (ప్రజాజ్యోతి) నవంబర్ 03: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని నూతన ఆవిష్కరణల దిశగా నడిపించడమే లక్ష్యంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పీఎం శ్రీ పాఠశాలల డైస్ కార్యక్రమంలో భాగంగా బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీఎ=ఒ), నర్సాపూర్ ఆధ్వర్యంలో 8, 9 తరగతులకు చెందిన సుమారు 150 మంది విద్యార్థులకు ఆవిష్కరణలు, వ్యవస్థాపక దృక్పథంపై ప్రేరణాత్మక తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీవీఆర్ఐటీ అధ్యాపకులు డా. పి. చంద్రబాబు, డా. కె. శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో పుస్తక జ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు ఎంతో కీలకమని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా, భవిష్యత్తులో ఇతరులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే స్థాయికి విద్యార్థులు ఎదగాలని వక్తలు ఆకాంక్షించారు. పట్టుదల, నిరంతర కృషి, వినూత్న ఆలోచనలతో సాధారణ స్థాయి నుంచి అసాధారణ విజయాలు సాధించిన తెలుగు ప్రముఖుల స్ఫూర్తిదాయక విజయగాథలను వివరించి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.తమ గ్రామంలో, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటికి సులభమైన, ఆచరణ సాధ్యమైన పరిష్కారాలను అన్వేషించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి సమస్యలోనూ ఒక కొత్త ఆవిష్కరణకు అవకాశం ఉంటుందని, ప్రశ్నించే తత్వం, ఆసక్తి, ప్రయోగాత్మక ఆలోచనలే భవిష్యత్తు విజయాలకు పునాదులని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చర్చలు, వివిధ కార్యకలాపాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. సాంబయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



రెవెన్యూ సేవలలో అలసత్వాన్ని సహించేదిలేదు: కలెక్టర్

• వెల్దుర్తి తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

• రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే భూభారతి రీసర్వే లక్ష్యం • కలెక్టర్ ప్రతిమా సింగ్





నవంబర్ 3 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :రెవెన్యూ సేవలలో అలస త్వాన్ని సహించేది లేదని పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా తాసిల్దారు చిత్తశుద్ధితో పని చేయాలి భూముల రీ సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యాన్ని వీడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ తాసిల్దారులనుహెచ్చరించారు.మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో భూధార్, ల్యాండ్ రీ సర్వే, ధాన్యం కొనుగోలు, త్రిబుల్ ఆర్ , ప్రజావాణి పెండింగ్ సమస్యలు, సంబంధిత రెవెన్యూ అంశాలపై ఆర్డీవోలు తాసిల్దారులతో కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ పరమైన అంశాలలో పక్కా ప్రణాళికతో పారదర్శక రెవిన్యూ పాలన లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. రెవెన్యూ సేవలలో అలస్యాన్ని సహించేది లేదని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.. భూముల సమగ్ర రీ-సర్వే భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మరియు భూ రికార్డుల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియను మెదక్ జిల్లాలో క్షేత్రస్థాయిలో పటిష్టంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. -సర్వే లక్ష్యాలు, ప్రక్రియ, రైతులకు కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించి వారి సహకారం పొందాలని సూచించారు.భూ రీ సర్వే విషయంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా రైతులకు ముందస్తు సమాచారం అందించి, వారి సమక్షంలోనే సరిహద్దుల గుర్తింపు జరపాలి. అనిచెప్పారు.విధుల్లో నిర్లక్ష్యం వహించే తాసిల్దారుల దగ్గర నుండి మండల సర్వేయర్లు లేదా లైసెన్స్‌డ్ సర్వేయర్లపై కఠిన చర్యలు ఉంటాయని, అవసరమైతే సస్పెన్షన్ వేటు వేస్తామని హెచ్చరించారు. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి భూభాగానికి 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య అయిన భూదారి నెంబర్ను కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు రీ-సర్వే ఆధారంగా భూదార్ నెంబర్, ల్యాండ్ బేస్డ్ మ్యాప్ (ఎల్ బి ఎం) అనుసంధానం చేయడం ద్వారా భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాల్లో ఎలాంటి ఫోర్జరీలకు తావులేకుండా పక్కాగా రికార్డులు రూపొందుతాయని స్పష్టంచేశారు .పెండింగ్ కోర్టు కేసులు - రెవెన్యూ వివాదాలు వివిధ కోర్టుల్లో మరియు ట్రిబ్యునళ్లలో పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల కేసులకు సంబంధించి రెవెన్యూ అధికారులు తగిన రికార్డులతో కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు ఉన్న భూములపై జాయింట్ ఫీల్డ్ సర్వేలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతిలో సరిహద్దులను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు జీవో 59 కింద ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. క్షేత్రస్థాయి పరిశీలనను క్షుణ్ణంగా పూర్తి చేసి, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా నిజమైన లబ్ధిదారుల దరఖాస్తులను మాత్రమే ఆమోదించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగాపరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తహసీల్దార్లు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ, నిర్దేశిత గడువులోగా రీ-సర్వే మరియు రికార్డుల ప్రక్షాళన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సర్వే ద్వారా ప్రతి భూమికి భూదార్ నంబర్ కేటాయించడంతోపాటు ఎల్‌బీఎం ద్వారా భూముల హక్కులు, సరిహద్దులకు స్పష్టత ఏర్పడుతుందని తెలిపారు. భూములు రి సర్వే జరిగేటప్పుడు తాసిల్దార్లు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సర్వే టీమ్స్ సర్వే చేస్తున్న విధానాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని భూముల రీ సర్వే రైతుల సమక్షంలోనే చేపట్టే విధంగా చూడాలన్నారు. క్షేత్రస్థాయిలో రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలనకు వెళ్ళినప్పుడు వెల్దుర్తి మండల తాసిల్దార్ సర్వే నిర్వహణ తీరు తెలియకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు.సర్వే సెటిల్‌మెంట్ తర్వాత భూముల క్రయ విక్రయాలు పారదర్శకంగా సాగేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సర్వే పూర్తయిన తర్వాత పట్టాదారు పాసుపుస్తకాలు, పహాణీ పత్రాలు మరింత... సులభం అవుతాయని చెప్పారు. అంతకుముందు భూధార్ ,రీ సర్వే ప్రక్రియపై క్షేత్రస్థాయిలోఎదురవుతున్న అనుభవాలను వారి మాటలలో స్వయంగా తెలుసుకున్నారు.ప్రభుత్వ భూముల్లో నివాసముంటున్న అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం జీవో 59 కింద వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి, అనర్హుల చేతుల్లోకి ప్రభుత్వ భూములు పోకుండా జాగ్రత్త వహించాలని, నివేదికలను త్వరగా సమర్పించాలని తహసీల్దార్లను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత ఫిర్యాదులపై తహసీల్దార్లు తక్షణమే స్పందించాలని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రెవెన్యూ యంత్రాంగం జవాబుదారీతనంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణి పెండింగ్ సమస్యలపై ప్రతిఘటన పరిష్కరించాలన్నారు, త్రిబుల్ ఆర్ సమస్యలపై తాసిల్దార్లతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని ప్రస్తుతం జిల్లాలో 530 సెంటర్లు ప్రారంభించాల్సి ఉండగా 280 సెంటర్స్ ప్రారంభించామన్నారు 14 సెంటర్ల నుండి 412 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.ల్యాండ్ అక్విజిషన్ లక్ష్యాలను పూర్తి చేయాలి అన్నారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ట్రైనీ కలెక్టర్ మహమ్మద్‌శ్రీఅహ్మద్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ రామకృష్ణ, తూప్రాన్ బావయ్య, సంబంధిత తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు మాని సాగునీరు అందించాలి

• బిఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

• వెంకట్రావుపేటకు చేరుకున్న 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర



తొగుట, నవంబర్ 03 (ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టు పై కుట్రలు మాని రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని బిఆర్ఎస్ తొగుట మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాలని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు పూర్తి చేసి కన్నెపల్లి పంపులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు పెద్దపల్లి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ ల ఆధ్వర్యంలో 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్రకు ఏడవ రోజు తొగుట మండలం వెంకట్రావుపేట కు చేరుకోగా బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సోమవారం రాత్రి గ్రామానికి చేరుకున్న యాత్ర బృందానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి రాత్రి బస, భోజన వసతులు కల్పించి వారికి స్వాగతం పలికారు. తిరిగి మంగవారం ఉదయం గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం యాత్రికులకు ఘనంగా సన్మానించి సైకిల్ యాత్ర ను ప్రారంభించి వారితో కొంత దూరం సైకిల్ పై ప్రయాణించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీడిపల్లి రాంరెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షతో వ్యవహరిస్తూ కుట్రలు చేస్తోందని విమర్శించారు. బ్యారేజీల పునరుద్ధరణ పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తుండటంతో గోదావరి జలాలు వృథాగా సముద్రం పాలవుతున్నాయని, ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు మేడిగడ్డ వద్ద రెండు పిల్లర్లు దెబ్బతిన్నాయని చెబుతూ లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న ప్రభుత్వం అదే ప్రాజెక్టులోని మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగునీరు ఎలా తరలిస్తుందని ప్రశ్నించారు. మల్లన్న సాగర్ పక్కనే బ్లాస్టింగ్‌లు జరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని, ప్రాజెక్టుల భద్రతపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో సాగునీటి రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతిని గుర్తు చేస్తూ, రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి మళ్లీ గాడిలో పడాలంటే కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు.

కాళేశ్వరం పై కుట్రలు తిప్పి కొడుతున్నాం

పెద్దపల్లి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ లు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర చేపట్టినామని, యాత్రలో భాగంగా వివిధ గ్రామాల్లో రైతులను కలుస్తూ సాగునీటి కొరత, వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందకపోవడం, ఎరువుల కొరత, పంటలు ఎండిపోవడం వంటి సమస్యలను రైతులు తమ దృష్టికి తీసుకువస్తున్నారని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రైతుల కష్టాలు తీరుతాయని, గతంలో మాదిరిగా సాగునీరు అందుతుందని పలువురు రైతులు, ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు వెంటనే పూర్తి చేసి కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని, కాళేశ్వరం పరిధిలోని పంప్‌హౌస్‌లు, రిజర్వాయర్లను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకట్రావుపేటలో తమకు రాత్రి బస, భోజన సదుపాయాలు కల్పించడంతో పాటు ఉదయం ఘనంగా స్వాగతం పలికి సన్మానించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి కి గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బండారు కవిత స్వామిగౌడ్, బక్క కనకయ్య, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, వేల్పుల స్వామి, మంగ నర్సింలు, చంద స్వామి, తగరం అశోక్, కర్ణాకర్, శివయ్య, రాములు, చంద్రం, బాలయ్య, పర్శయ్య, లక్ష్మణ్ లతో పాటు యాత్ర బృంద సభ్యులు కాశిపాక వాసు, ఆరెపల్లి సురేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పరుపల్లి అనిల్, మేకల నవీన్, గుండబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



దుర్గం చెరువు అంగన్వాడీ కేంద్రంలో టిఫిన్ కార్యక్రమం ప్రారంభం

గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం



మోమిన్ పెట్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లా, మోమిన్‌పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో మంగళవారం ఉదయం 9 గంటలకు అంగన్వాడీ కేంద్రంలో టిఫిన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ ముఖ్యంగా పాల్గొని టిఫిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే ఆహార నాణ్యత, పరిశుభ్రత విషయంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు కూడా పౌష్టికాహారాన్ని తీసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, రాములమ్మ, ఆయాలు లక్ష్మి, అనసూయ, గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ భూములకు రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలి!

- 9వ రోజుకు చేరిన రైతుల రిలే నిరాహార దీక్షలు
- రైతుల సహనాన్ని పరీక్షించవద్దు.. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు
-- యు.బుగ్గప్ప హెచ్చరిక



యాలాల్ సెప్టెంబర్3 ప్రజా జ్యోతి : యాలాల్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం రైతుల నుంచి సేకరించిన భూములకు ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ రైతులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు తొమ్మిదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతుల దీక్షలకు మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ.. రైతుల అంగీకారం, చట్టబద్ధమైన ప్రక్రియ, న్యాయమైన పరిహారం వంటి అంశాలను పక్కనపెట్టి భూములు తీసుకోవడం అన్యాయమని అన్నారు. భూమినే నమ్ముకొని జీవిస్తున్న రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాల్సి ఉందని, ఆ చట్టంలోని నిబంధనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల నిర్మాణం పేరుతో రైతుల జీవితాలను రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు.

ప్రభుత్వానికి మా హెచ్చరిక ఏమిటంటే.. :రైతుల సమస్యను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలి. రైతులతో చర్చలు జరిపి, వారి భూములకు న్యాయమైన పరిహారం చెల్లించాలి. లేకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం. రైతుల ఐక్య పోరాటాన్ని అణచివేయాలని చూస్తే ప్రజా ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వీక్రూ జిల్లా నాయకులు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.చంద్రయ్య,బాలరాజ్, వెంకటయ్య, చంద్రమ్మ,బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్యంలో వైష్ణవికి 12 ప్రపంచ రికార్డులు



హైదరాబాద్, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) : కేవలం 12 ఏళ్ల వయసులో ఏకధాటిగా 12 గంటల పాటు కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి 12 ప్రపంచ రికార్డులు సాధించి చిన్నారి రుంకు వైష్ణవి అందరి ప్రశంసలు అందుకుంది. స్పందన నృత్యకేళి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'గణ నృత్యం' కార్యక్రమంలో 122 భంగిమలు, 522 పాటలకు అనుగుణంగా నృత్యం చేసి ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా భారత్ వరల్డ్ రికార్డ్స్ అధ్యక్షుడు, ప్రపంచ రికార్డుల నేషనల్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణారావు, ప్రపంచ రికార్డుల జ్యూరీ సభ్యురాలు, మిస్ గార్జియస్ ఇండియా-2026 విజేత అలిసియా జోసెఫ్, రాష్ట్ర ప్రతినిధి దందు ఉషశ్రీ వైష్ణవికి 12 రికార్డుల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిన నృత్య గురువు డా.ఎన్.రవికుమార్‌ను అతిథులు అభినందించారు.

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, ఉపాధ్యక్షుడు, టీటీడీ బోర్డు సభ్యుడు బొంగూరి మహేందర్ రెడ్డి, నెమూరి శంకర్ గౌడ్, ప్రేమ్ కుమార్, అల్లాడి తనీష్, ఎరుకొండ రాజు, కుప్ప శ్రీకాంత్ గౌడ్, జక్క కృష్ణ, నందగిరి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్.!



ఇబ్రహీంపట్నం నవంబర్ 3 ప్రజాజ్యోతి : డ్వాక్రా మహిళా సంఘాల కోసం కుర్చీలు అందించిన బిఆర్ఆర్ ఫౌండేషన్ వారు ఉదారతను చాటుకున్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోలు, ముకునూర్, పోల్కంపల్లి గ్రామాల డ్వాక్రా మహిళా సంఘాలకు, గ్రంథాలయానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆదేశాలతో ఫౌండేషన్ చెరుకూరి రవీందర్, ములుగు సంజీవ సభ్యులు, సుమారు 100 కుర్చీల వరకు అందించారు. ప్రజలకు రావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించడంలో డిఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని రాంరెడ్డి అన్నారు. రాయపోల్, ముకునూరు గ్రామాల సర్పంచులు మమత శ్రీశైలం, శిల్ప ప్రేమ్ కుమార్, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

లింగన్నపల్లి పాఠశాలలో విద్యార్థులకు

అల్పాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభం

- ప్రభుత్వం చేపట్టిన అల్పాహార కార్యక్రమంతో విద్యార్థులకు ఎంతో మేలు - సర్పంచ్ పంది మోటి కిష్టమ్మ హనుమంతు



చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 03 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని లింగన్నపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ స్థానిక సర్పంచ్ పంది మోటి కిష్టమ్మ హనుమంతు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోడంగంటి యాదమ్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు. అనంతరం సర్పంచ్ పంది మోటి కిష్టమ్మ మాట్లాడుతూ.విద్యార్థుల ఆరోగ్యం,విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులకు పోషకాహారం అందించడం ద్వారా వారు ఆరోగ్యంగా ఉంటూ చదువుపై మరింత ఏకాగ్రత చూపేందుకు దోహదపడుతుంద న్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, పోషకాహార సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోషకాహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం,విద్య పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్, అంజమ్మ, పంది మోటి తిరుపతి, గుంజరాజు, పంది మోటి మొగులమ్మ, ఇరుగ దిండ్ల ఈశ్వరమ్మ, ప్రధానోపాధ్యాయులు, పంది మోటి కురుమంతి, గడ్డం లక్ష్మణ్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

కలుషిత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ.9 లక్షలతో నూతన తాగునీటి పైపులైన్ పనులు ప్రారంభం : భానుక నర్మద మల్లిఖార్జున్



బోయిన్ పల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి) : సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 4వ వార్డు రాజలింగం గార్డెన్, శ్రీనివాస గార్డెన్ ప్రాంతాల్లో కలుషిత తాగునీటి సమస్యకు పరిష్కారం లభించనుంది. గత కొంతకాలంగా తాగునీటి పైపులైన్లలో మురుగునీరు కలవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కంటోన్మెంట్ బోర్డు నిధుల నుంచి రూ.9 లక్షలు మంజూరు కావడంతో నూతన తాగునీటి పైపులైన్ నిర్మాణ పనులను బానుక నర్మద మల్లిఖార్జున్ ప్రారంభించారు.స్థానిక బస్తీ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ సమస్యను కంటోన్మెంట్ బోర్డు సీఈఓతో పాటు వాటర్ వర్క్స్ అధికారి రాజ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన అధికారులు నూతన పైపులైన్ ఏర్పాటుకు నిధులు కేటాయించడంతో పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం తమ ప్రాధాన్యత అని, ప్రజారోగ్యానికి ఇబ్బందులు కలగకుండా కలుషిత నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా 2, 3వ వార్డుల పరిధిలో ఉచిత తాగునీటి పథకానికి సంబంధించి అధిక బిల్లులు వస్తున్నాయని బస్తీ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి అధిక బిల్లుల సమస్య పరిష్కారానికి తగిన నిర్ణయం తీసుకునేలా ప్రయత్నిస్తానన్నారు. ఉచిత తాగునీటి పథకం ప్రయోజనం పొందేందుకు వినియోగదారులు తమ నీటి కనెక్షన్లకు ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

పేద, మధ్యతరగతి ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడకుండా చూడటమే తమ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని బానుక నర్మద మల్లిఖార్జున్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు టోపీ శంకర్, బీజేపీ కన్వీనర్ విజయ్ ఆనంద్, రాజ్ మల్లేష్, ప్రభాకర్, రాములు, శంకర్, రాజు, రమేష్ చారి, నర్సింగ్, ప్రేమ్ కుమార్, జగన్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీ ప్రజలు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

మాతా అమృతానందమయి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

అధికారులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచన





బోయిన్ పల్లి, నవంబర్ 3.(ప్రజా జ్యోతి) : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మాతా అమృతానందమయి నగర పర్యటన నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు.ఈ మేరకు మంగళవారం మహేంద్ర హిల్స్‌లోని అమృతానందమయి మఠం నిర్వాహకులు, కంటోన్మెంట్ అధికారులు, పోలీస్ శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ నెల 9వ తేదీ సాయంత్రం నగరానికి చేరుకోనున్న మాతా అమృతానందమయి 12వ తేదీ వరకు మహేంద్ర హిల్స్‌లో బస చేయనున్నారు. ఈ పర్యటనలో సుమారు 1,000 మంది భక్తులు, వాలంటీర్లు పాల్గొననున్నారు. ఆమె వెంట 20 బస్సులు, 20 కార్లు, ఏడు ట్రక్కుల్లో అనుచరులు రానున్న నేపథ్యంలో వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.మఠం పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మాతా అమృతానందమయిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో వీఐపీలు, భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భద్రత, పార్కింగ్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు.మహేంద్ర హిల్స్ కేంద్రంగా అమృతానందమయి మఠం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం కావాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు. ఈ పర్యటన విజయవంతం కావడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

వన్ హెల్త్ డే సందర్భంగా సీఎంసి ఆధ్వర్యంలో నిఘా అవగాహన కార్యక్రమం



శేరిలింగంపల్లి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : మానవ ఆరోగ్యం, జంతు ఆరోగ్యం, పర్యావరణం పరస్పరం అనుసంధానమై ఉన్నాయనే అంశాన్ని ప్రజలకు తెలియజేస్తూ,వన్ హెల్త్ డే సందర్భంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త పర్యవేక్షణ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది.మాంసం,పాల ఉత్పత్తుల సురక్షిత నిర్వహణ,పరిసరాల పరిశుభ్రత,అపరిశుభ్రత వల్ల తలెత్తే ఆరోగ్య ప్రమాదాల నివారణపై ఈ కార్యక్రమంలో దృష్టి సారించారు.సీఎంసి వెటర్నరీ,వైద్య,పారిశుధ్య విభాగాలు, మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇందులో భాగంగా అధికారులు 11 మాంసం దుకాణాలు,4 డెయిరీ ఫారాలను తనిఖీ చేశారు.పరిశుభ్రత, పారిశుధ్య పరిస్థితులు,జంతువుల ఆరోగ్యానికి సంబంధించిన అంశాలు, జంతు వ్యర్థాల నిర్వహణ, పారవేత విధానాలను పరిశీలించారు. అపరిశుభ్రమైన పరిస్థితులు, వ్యర్థాలను సరిగా పారవేయకపోవడం, మనుషులు--జంతువులు--పర్యావరణం మధ్య వ్యాధులు వ్యాపించే అవకాశాలు వంటి ప్రజారోగ్య ప్రమాదాలను అధికారులు పరిశీలించారు. అవసరమైన చోట సరిదిద్దాల్సిన చర్యలను గుర్తించి, పరిసరాల పరిశుభ్రతను పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.మాంసం విక్రేతలు, డెయిరీ కార్మికులకు సురక్షితమైన నిర్వహణ పద్ధతులు, వ్యక్తిగత పరిశుభ్రత, పని ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం, కలుషితాన్ని నివారించడం, వ్యర్థాలను సరైన విధంగా పారవేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు నిర్దేశిత పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.వన్ హెల్త్ విధానం ప్రకారం మానవులు, జంతువులు, పర్యావరణం ఆరోగ్యం ఒకదానితో మరొకటి ముడిపడి ఉంటాయి.ఈ తరహా సమన్వయ నిఘా, అవగాహన కార్యక్రమాల ద్వారా ముందస్తు నివారణ చర్యలను బలోపేతం చేయడం, బాధ్యతాయుతమైన నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన పట్టణ వాతావరణాన్ని కల్పించడం సీఎంసి లక్ష్యంగా పెట్టుకుంది.



నేడు దివ్యాంగులకు బస్సు మేళ

- దివ్యాంగుల సమైక్య ప్రతినిధుల వెల్లడి



తాండూరు నవంబర్ 3 ప్రజా జ్యోతి : తాండూరు బస్సు స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం రోజు తాండూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన దివ్యాంగులకు 50శాతం రాయితీ పొందే విదంగా బస్ పాస్ లను జారించడం జరుగుతుందని వికలాంగుల సమైక్య ప్రతినిధులు ఒక ప్రకటనలో వివరించారు. ఈ సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర (బీ వీ హెచ్ పీ ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు, జిల్లా అధ్యక్షుడు పోతురాజు సుధీర్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా, తాండూర్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో దివ్యాంగులకు బస్ పాస్ మేళా (క్యాంపు) నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ బస్ పాస్ క్యాంపుకు, పెద్దేముల్, యాలాల, తాండూర్, బషీరాబాద్ మండలాల దివ్యాంగులు హాజరై ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. బస్ పాస్ మేళాకు వచ్చేటప్పుడు అందరూ దివ్యాంగులు కూడా ప్రభుత్వంచే జారీ చేయబడిన సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులు, పాస్ ఫోటో, బస్ పాస్ రుసుం 50 రూపాయలు తీసుకొని శుక్రవారం ఉదయం 11 గంటలకు,తాండూర్ బస్ స్టేషన్ కు రాగలరని కోరారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాండూర్ డిపో మేనేజర్ పరిటాల ప్రవీణ్ కుమార్ హాజరవుతారని వెల్లడించారు.మరిన్ని వివరాల కోసం సెల్ నంబర్ 9182190549కు సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థుల ప్రగతిపై నిరంతర మూల్యాంకనం చేపట్టాలి

- మిడ్టెన్ పరీక్షలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలి
- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్



పరిగి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి పాఠశాలల్లో నిరంతర మూల్యాంకనం నిర్వహించాలని వికారాబాద్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్ మస్తాన్ సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో నిర్వహించిన బేస్‌లైన్ పరీక్షల అనంతరం నవంబర్‌లో మిడ్టెన్ పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో విద్యార్థులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యా ఫలితాల్లో వికారాబాద్ జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.

మంగళవారం పరిగి జడ్పీహెచ్ఎస్ నంబర్-1 పాఠశాలలో నిర్వహించిన పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు తరచూ అభ్యాస పరీక్షలు నిర్వహించి, వారి విద్యా సామర్థ్యాలను మెరుగుపరచాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిగి మండల విద్యాధికారి అం జయ్య, పరిగి జడ్పీహెచ్ఎస్ నంబర్-1 పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, వనరుల వ్యక్తులు ఎండీ ఉస్మాన్ అలీ, రాజేష్, అకాడమిక్ ప్యానల్ బృంద సభ్యులు లక్ష్మణ్, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చిట్యాల పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



శేరిలింగంపల్లి, నవంబర్ 03 (ప్రజాజ్యోతి) : ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, రికార్డుల పరిరక్షణ, అధికారుల పనితీరు,ట్రాఫిక్ విధుల అమలు, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు.మైనర్లకు వాహనాలు ఇచ్చే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించి,రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను అరికడుతూ,వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిర్వహణ మరింత మెరుగుపడేలా అధికారులు,సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్-2 శేషాద్రి రెడ్డి, ఐపీఎస్, ఏడీసీపీ ట్రాఫిక్-2 వీరన్న, కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ గిరిప్రసాద్,కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ తిమ్మప్పతో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిభకు వైకల్యం అడ్డుకాదు

ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుంది
జిల్లా విద్యాశాఖాధికారి వై. తిరుపతిరావు

కరీంనగర్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):
ప్రతిభకు వైకల్యం ఎప్పటికీ అడ్డుకాదని, ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి వై. తిరుపతిరావు అన్నారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి ప్రత్యేక అవసరాలు గల పిల్లల క్రీడా, సాంస్కృతిక పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాధికారి వై. తిరుపతిరావు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోని నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించడంతో పాటు, వారికి సమాన అవకాశాలు కల్పించడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు.



ఇలాంటి వేదికలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, జీవితంలో మరింత ముందుకు సాగేందుకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి మండల స్థాయి పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించిన 200 మందికి పైగా విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులకు పరుగు పందెం, కుర్చీ పరుగు, వ్యాసరచన, చిత్రలేఖనం తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు.
అనంతరం వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి చేతుల మీదుగా బహుమతులు, పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి దాసి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, రామానంద తీర్థ, శ్రీధర్ రెడ్డి, జ్యోతి, జిల్లాలోని ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, ఐఈఆర్పీలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాల మహానాడు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పులి సుధీర్ నియామకం



కొత్తపల్లి / నవంబర్ 3, (ప్రజా జ్యోతి):
మాల మహానాడు (చెన్నయ్య సంఘం) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పులి సుధీర్‌ను నియమించినట్లు సంఘం నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా పులి సుధీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు బలోపేతానికి, మాల సామాజిక వర్గ అభ్యున్నతికి, హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘం ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలోని మాల సోదరులందరినీ ఐక్యం చేసి, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పులి సుధీర్ నియామకం పట్ల పలువురు నాయకులు, సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

యాసంగిలో ఆరుతడి పంటలు సాగు చేయాలి
మండల వ్యవసాయ అధికారి ఉమాపతి

ఎలిగేడు అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):
మండలంలోని లాలపల్లి, ముప్పిరితోట, బురహాన్ మియాపేట గ్రామాల్లో రైతులకు మండల వ్యవసాయ అధికారి ఎం. ఉమాపతి ఆరుతడి పంటల సాగుపై అవగాహన





కల్పించారు. ఈ సందర్భంగా ఉమాపతి, మాట్లాడుతూ.ఎల్‌నినో ప్రభావంతో సూపర్ ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో నీటి వనరులు తగ్గి, ఎండ తీవ్రత పెరిగే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల యాసంగిలో అధిక నీటి వినియోగం అవసరమైన వరి పంటకు బదులుగా మొక్కజొన్న, వేరుశనగ, పొద్దుతిరుగుడు, పెసర, మినుము, నువ్వులు, శనగ వంటి ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం ఉమాపతి సర్పంచులు, ఏలేటి వెంకట్ రెడ్డి , గోపు రజిత లక్ష్మారెడ్డి, ఏఈఓ లు సురేష్ ,గణేష్, నరేష్ రైతులు పాల్గొన్నారు.

చంద్రకళ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ధర్మారం, నవంబర్3(ప్రజా జ్యోతి న్యూస్):
కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో ఎల్ఎల్బీ ద్వితీయ సంపత్సరం చదువుతున్న విద్యార్థిని చంద్రకళ నవంబర్ 1, 2026న మృతి చెందడం పట్ల బహుజన సంక్షేమ సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు.పేద కుటుంబానికి చెందిన విద్యార్థిని చంద్రకళ మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని నాయకులు పేర్కొన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యూనివర్సిటీ యాజమాన్యంపై ఉందని స్పష్టం చేశారు. కుటుంబానికి తక్షణమే రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, కుటుంబంలోని ఒకరికి శాతవాహన యూనివర్సిటీలో ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా యూనివర్సిటీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి తగిన సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎస్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు జనగామ నరేష్, ధర్మారం మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షులు నెరువట్ల అభిలాష్, ఎండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి, మోదుంపల్లి గంగయ్యతో పాటు పలువురు బిఎస్ ఎస్,ఎంఆర్పిఎస్, నాయకులు పాల్గొన్నారు.



జలసిరి"'తో ప్రతి వర్షపు చుక్కనూ ఒడిసి పట్టాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, నవంబర్, 3(ప్రజాజ్యోతి):
ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ పంటకుంట తప్పడం ద్వారా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



సూచించారు. జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లిలో వివి జి రాంజీ కార్యక్రమం ద్వారా నిర్మించిన కమ్యూనిటీ వ్యవసాయ ఇంకుడు గుంతను, నాగుల మల్యాల గ్రామంలో రైతు ఎడ్ల లత పొలం వద్ద నిర్మించిన పంట కుంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల, నీటి సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం కింద గుంతల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడం ద్వారా భవిష్యత్తులో నీటి కరువు రాకుండా చూడవచ్చని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు, పంట పొలాల వద్ద పంట కుంటలు, ప్రభుత్వ భూముల్లో కమ్యూనిటీ వ్యవసాయ ఇంకుడు గుంతల నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. వివి జి రాంజీ కార్యక్రమం ద్వారా ఈ పనులు చేపడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. జలసిరి ద్వారా నీటి వనరులు పెంపొందించేందుకు, రైతులకు మరింత మేలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎల్ నినో నేపథ్యంలో జలసిరి కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జి పనులను చేపట్టామని, వీటిని నిర్మించుకునేందుకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని సూచించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం పై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో నిర్మించే కమ్యూనిటీ ఇంకుడు గుంతల్లో చేపల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన



కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సిబ్బంది వివరాలు, వైద్య సేవలు, మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కేంద్రానికి వస్తున్న రోగుల సంఖ్య, ఆరోగ్య పరీక్షల గురించి వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీ సందర్శన

కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.
పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బాలికలకు కల్పిస్తున్న వసతులు, భోజన సదుపాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

పక్కాభవనాలకు భూ కేటాయింపులు పూర్తి చేయాలి:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి భూ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా ఎలగందల్ మోడల్ స్కూల్, కేజీబీవీల్లో శానిటేషన్ మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థుల కోసం కావలసిన అవసరాలు, సౌకర్యాలు, అవసరమైన మరమ్మతులకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీడీవో శ్రీనివాస్, ఎం ఏ ఓ సంతోష్, మండల ప్రత్యేక అధికారి రణధీర్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ స్వాతి, ఇంజనీర్ స్పందన, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఏవో ఆనందం, ప్రిన్సిపాల్లు రమాదేవి, కే శ్రీనివాస్, సర్పంచులు శ్రీనివాస్, అంజయ్య, చంద్రకళ, నిమ్మల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాంస్కృతిక వేదికపై పారమిత హెరిటేజ్ సంగీత బృందం విజయదుందుభి

గ్రూప్ మ్యూజికల్ బ్యాండ్ విభాగంలో ప్రథమ స్థానం
సోలో విభాగంలోనూ విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):
జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకుంటున్న కరీంనగర్ పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు మరో అరుదైన ఘనత సాధించారు.



మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో అక్టోబర్ 23 నుంచి 28 వరకు నిర్వహించిన 21వ అంతర్జాతీయ సాంస్కృతిక ఉత్సవం 'ఉద్భవ్ ఉత్సవ్–2026'లో పాఠశాలకు చెందిన సంగీత బృందం అద్భుత ప్రతిభ కనబరిచి గ్రూప్ మ్యూజికల్ బ్యాండ్ విభాగంలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.గ్వాలియర్‌లోని ఐటీఎం యూనివర్సిటీలో ఉద్భవ్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక ఉత్సవంలో మంగోలియా, కిర్గిజిస్తాన్, స్లోవేకియా తదితర దేశాలకు చెందిన సంగీత బృందాలు పాల్గొన్నాయి. అంతర్జాతీయ స్థాయి కళాకారులతో పోటీపడి పారమిత విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించడం విశేషం.ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన కిట్ట చరణ్, ఎం. సాన్విరెడ్డి, వి. అన్విక, సి.హెచ్. హన్నా, కృష్ణసాయి, పి. గౌతమ్, ఎం. సంరక్ష్, ప్రిశాంక్ ఠాకూర్, ఎం. త్రియాన్స్, కార్తికేయ, ఎం. ఆస్సన్ మోసిస్, ఏవీకే క్రితిక్, ఏ. విహాన్‌లతో కూడిన సంగీత బృందం విజేతగా నిలిచింది. అదేవిధంగా వాద్య సంగీతం సోలో విభాగంలో ఎనిమిదో తరగతి విద్యార్థి కిట్ట చరణ్ ప్రథమ స్థానం, ఏవీకే క్రితిక్ ద్వితీయ స్థానం సాధించారు.విద్యార్థుల క్రమశిక్షణ,



సమన్వయం, అంకితభావం, సంగీత నైపుణ్యం ఈ విజయానికి దోహదపడ్డాయని పాఠశాల డైరెక్టర్ హనుమంత రావు తెలిపారు. సంగీత ఉపాధ్యాయుల నిరంతర శిక్షణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు విజేత విద్యార్థులను అభినందించారు. పాఠశాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్, సాహు, సూరజ్‌లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రశ్మిత, రాకేశ్, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణ, శర్మిష్ఠ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనానికి గ్రహణం ?

ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని నిర్మాణం,
శిథిలావస్థకు చేరిన పాత పంచాయతీ భవనం,
కొత్త ప్రభుత్వంపైనే గ్రామస్థుల ఆశలు

ఎండపల్లి, నవంబరు 3 ,ప్రజాజ్యోతి:
గ్రామ పాలనకు కేంద్రంగా ఉండాల్సిన గ్రామ పంచాయతీ



కార్యాలయ భవన నిర్మాణానికి గ్రహణం పట్టింది. ఏళ్లు గడుస్తున్నా నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో గుల్లకోట గ్రామస్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. మరోవైపు పాత పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో కార్యాలయ నిర్వహణ ఇబ్బందిగా మారింది. గతంలో ప్రారంభించిన నూతన భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోవడం తో అయోమయ పరిస్థితి నెలకొంది.

మారుతున్న పాలకులు.. మారని పరిస్థితి..

గ్రామ పంచాయతీకి సొంత భవనం ఉండాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వంలో నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే పనులు పూర్తికాకపోవడంతో భవనం అసంపూర్తిగానే మిగిలిపోయింది. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా నిర్మాణ పనుల్లో మాత్రం పురోగతి కనిపించడం లేదు. గ్రామ పరిపాలనకు అవసరమైన కార్యాలయ భవనమే అందుబాటులోకి రాకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పాత భవనం శిథిలావస్థలో..

నూతన భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో పాత పంచాయతీ భవనంపైనే ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఆ భవనం సైతం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తమవుతోంది. గ్రామసభలు, సమావేశాలు, ప్రజలకు అవసరమైన వివిధ సేవల నిర్వహణకు సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర వుతున్నాయి.

కొత్త ప్రభుత్వంపై ఆశలు!

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనైనా తమ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మోక్షం లభిస్తుందని గ్రామస్థులు ఆశిస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో నైనా మిగిలిన పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వం గుల్లకోట సమస్యపైనా దృష్టి సారించాలని అలాగే ఉన్నతాధికారులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అలాగే నూతన పంచాయతీ పాలకవర్గమైనా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి భవన నిర్మాణాన్ని పూర్తి చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు,

ఉన్నతాధికారులకు నివేదిస్తాం:



గుల్లకోట గ్రామ పంచాయతీ భవన అసంపూర్తి నిర్మాణంపై ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తాం. వారి సూచనల మేరకు తదుపరి చర్యలు చేపట్టి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.
దొండ కృపాకర్, ఎంపీడీవో. ఎండపల్లి,

అకాల వర్షానికి తడిసిన ధాన్యం.. వెంటనే కొనుగోళ్లు చేపట్టాలి

రైతులకు నష్టం కలగకుండా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలి: బీజేపీ నాయకుల డిమాండ్

ముస్తాబాద్, నవంబర్ 3(ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పోతుగల్, ముస్తాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు



కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో బీజేపీ నాయకులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే మొలకలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, క్షేత్రస్థాయిలో కొనుగోళ్లు మాత్రం చేపట్టడం లేదని విమర్శించారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తాలు, పొల్లు పేరుతో రైతులకు అధిక కోతలు విధించకుండా, నాణ్యత ప్రమాణాల పేరుతో అనవసరమైన ఆంక్షలు పెట్టకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో రైతుల తరపున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్, కోశాధికారి జిల్లెల్ల మల్లేశం, శ్రీనివాస్ రావు, ఉపసర్పంచ్ కోల కృష్ణ, ధీటి సత్తయ్య, మార్గాల వేణుగోపాల్, పూనమ్ అనిల్, యాదగిరి, శ్యామ్, నాంపల్లి కనకయ్య, ఆది రమేష్, దారవేణి రాజు, కేసుగాని ఆకాష్, దిల్ కా రాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రైతులు వంగపెల్లి బాలయ్య, ఈర్ల పరశురాములు, పెంటం దుర్గయ్య, మాచర్ల రాజలింగం, గాలిగాని దుర్గయ్య, జంగ ఆశయ, జంగ కూశయ్య, జిల్లెల్ల కనకవ్వ, కొప్పు సుధాకర్ తదితరులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

వేసవి కరువుపై ముందస్తు గ్రామసభలో చర్చ..
గ్రామ అభివృద్ధికి సమష్టి నిర్ణయాలు

ధర్మారం,నవంబర్ 3 (ప్రజా జ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నందాల మల్లేశం అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాబోయే



వేసవిలో ఎదురయ్యే కరువు పరిస్థితులు, తాగునీటి సమస్యలు,వాటి నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై చర్చించారు.అలాగే గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు,ప్రజా సమస్యల పరిష్కారంపై వార్డు సభ్యులు, ఉపసర్పంచ్‌తో కలిసి చర్చించి పలు అంశాలను ప్రస్తావించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం సమష్టిగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వేములవాడ పట్టణ అధ్యక్షుడిగా చేకూర్తి నవీన్ ఏకగ్రీవ ఎన్నిక

వేములవాడ, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): సమాచార హక్కు చట్టం–2005 అమలు, ప్రజల్లో అవగాహన కల్పన, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన “పల్లెకో ప్రతినిధి” కార్యక్రమంలో భాగంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ అధ్యక్షుడిగా చేకూర్తి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి నర్సింగోజు శ్రీధర్, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లవేని సురేష్ నూతన అధ్యక్షుడు చేకూర్తి నవీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లా అధ్యక్షుడు పులి. మధుకర్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కమిటీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహన కల్పించి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు. కమిటీల ఏర్పాటులో చురుకుగా పాల్గొంటున్న జిల్లా ఇన్‌చార్జి నర్సింగోజు శ్రీధర్ మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టాలని కోరుకున్నారు.



మధులతను పరామర్శించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి నవంబర్03(ప్రజా జ్యోతి) పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో గల ప్రముఖ యోగా టీచర్ నరుకుళ్ళ అప్పారావు,వారి సతీమణి మధులత అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మంగళవారం వారి స్వగృహానికి వెళ్లి, ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. వైద్య విషయంలో పలు సూచనలు, సలహాలు అందజేశారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట సీనియర్



కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మురసు తుపాను పట్ల ప్రతి

ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి నవంబర్03 (ప్రజా జ్యోతి) మురసు తుపాను ప్రభావంతో సత్తుపల్లి ప్రాంతంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సూచించారు. తుపాను ప్రభావంతో వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని కారణంగా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా రైతులు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమ పంటలను కాపాడుకునేందుకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న పంటలను వర్షాలకు తడవకుండా,సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ధాన్యం నిల్వల విషయంలో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా ప్రజలు అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, పాత ఇళ్లలో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని,



భారీ వర్షాల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరారు.తుపాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అధికారులు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని, రైతులు తమ పంటల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

నడిపల్లి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా

సత్తుపల్లి నవంబర్03 (ప్రజా జ్యోతి) సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నడిపల్లి జనార్దన్ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ విజయ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి,జనార్దన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావుతో పాటు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్

నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

♦ ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి ♦ జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం కలెక్టరేట్ ,నవంబర్ 3 ,(ప్రజా జ్యోతి) కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ గోడౌన్‌లను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని, నిర్దేశించిన భద్రతా





ప్రమాణాలను పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం సీసీ కెమెరాల నియంత్రణ గదిని సందర్శించి కెమెరాల పనితీరు, రికార్డింగ్ వ్యవస్థ, విద్యుత్ బ్యాకప్, భద్రతా పర్యవేక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి అలసత్వం వహించరాదని సూచించారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే వాటిని సరిదిద్దాలని ఆదేశించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సంక్షేమానికి పెద్దపీట..!

♦ చాతకొండ బెటాలియన్‌లో కొత్త బ్యారెక్స్‌కు శంకుస్థాపన
♦ సిబ్బంది సౌకర్యాలే ప్రధాన లక్ష్యం
♦ మెన్ బ్యారెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి. నవంబర్ 3, (ప్రజాజ్యోతి) : – పోలీసు సిబ్బంది సంక్షేమానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం చాతకొండలోని 6వ బెటాలియన్ ను ఆయన సందర్శించారు. ముందుగా బెటాలియన్ కు చేరుకున్న ఎస్పీకి కమాండెంట్ పీ.సీ.వి. రమణ





పోలీసు శాఖ పనితీరు మరింత బలోపేతం అవుతుందని ఎస్పీ తెలిపారు. సంక్షేమమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్లు ఎ.వి. రమణయ్య, రామకృష్ణ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు జె. లెనిన్ బాబు, సి.హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, జి.వి. రామారావు, బి. జానయ్య, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. బెటాలియన్ లో సిబ్బంది కోసం నూతనంగా నిర్మించనున్న మెన్ బ్యారెక్స్ నిర్మాణానికి ఎస్పీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి కల్పిస్తున్న వసతులు, చేపట్టబోయే నూతన నిర్మాణాలపై కమాండెంట్ తో చర్చించారు. సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే



పేదల వైద్యం, విద్యకు రాష్ట్ర ప్రభుత్వ పెద్దపీట

♦ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
♦ కూసుమంచిలో నిర్మాణంలో వున్న 100 పడకల ఆసుపత్రి పనులను తనిఖీ చేసిన మంత్రి









పాలేరు ఆర్.సీ నవంబర్ 03 ప్రజా జ్యోతి సంక్షేమ కార్యక్రమాలతో పాటు వైద్య, విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం గంగబండ తాండా వద్ద రూ. 45.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఒకటో బ్లాక్ స్లాబ్ సెంట్రింగ్, స్టీల్ ఫ్యాబ్రికేషన్ పనులు జరుపుతున్నట్లు, రెండో బ్లాక్ స్లాబ్ వేసినట్లు అధికారులు తెలిపారు. రెండో బ్లాక్ కాలం కాంక్రీట్ పనులు జరుగుతున్నట్లు మంత్రికి వివరించారు. నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవాళ్ల పిల్లలకు కూడా ఉన్నతమైన విద్యను అందించడంతో పాటు, పేదవాడికి రోగమొస్తే నయం చేసుకునే ఆర్థిక స్థోమత లేని పరిస్థితుల్లో రోడ్డున పడకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైద్య రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో అవసరమైన ప్రతిచోటా 100 పడకల ఆసుపత్రులతో పాటు మౌళిక వసతులను ఏర్పాటు చేస్తూ, ఆసుపత్రుల రిక్వైర్మెంట్ బట్టి డాక్టర్లను కూడా కేటాయిస్తున్నామని తెలిపారు. గతంలో పేదవాడికి జబ్బు చేస్తే "అయ్యో.. ఇంత పెద్ద జబ్బు చేసింది, వైద్యం చేయించుకోవడానికి నా దగ్గర డబ్బు ఏముంది, నాకు చావే గతి" అనే రోజులు ఉండేవని, కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి పూర్తి భద్రత, భరోసా కల్పిస్తున్నామని మంత్రి అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం తీసుకునే వారికి కూడా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ధనికులకు ఏ రకమైన వసతులు అందుబాటులో ఉన్నాయో, అదే విధంగా పేదవాళ్లకు కూడా వైద్య, విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో సైతం వైద్య రంగానికి కావలసిన పూర్తి మౌళిక వసతులను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.మంత్రి పర్యటన సందర్భంగా డీసీహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వైద్య శాఖ ఈఈ టీ. ఉమామహేశ్వర రావు, కూసుమంచి తహసీల్దార్ సైదులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడికి దూరమైన పసికందులు..

♦ 45 రోజులకే మాతృవియోగం.. ఇద్దరు ఆడ కవలల దీనస్థితిలి
♦ ఆలనాపాలనకు ఆపన్నహస్తం కరువు.. భవిష్యత్తుపై కుటుంబ సభ్యుల ఆందోళన
♦ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దాతల కోసం ఎదురుచూపులు

తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి,నవంబర్ 3: అమ్మ ఒడిలో వెచ్చగా సేదతీరాల్సిన పసిప్రాయం వారిది. అమ్మ చేతి గోరుముద్దలు తింటూ, లాలిపాటలు వింటూ, అమ్మ ప్రేమానురాగాల మధ్య పెరగాల్సిన వయసు వారిది. కానీ విధి ఆ చిన్నారుల జీవితాల్లో తీరని విషాదాన్ని నింపింది. పుట్టిన 45 రోజులకే జన్మనిచ్చిన తల్లిని కోల్పోయి మాతృప్రేమకు దూరమయ్యారు. లోకాన్ని సరిగ్గా గుర్తించని వయసులోనే అమ్మను కోల్పోయిన ఇద్దరు ఆడ కవల శిశువుల పరిస్థితి పలువురి హృదయాలను కలచివేస్తోంది. ఆ పసికందుల ఆలనాపాలన, పోషణ, భవిష్యత్తు బాధ్యతలను తలచుకుంటూ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. తమ చిన్నారులకు అండగా నిలిచే మానవతావాదులు, దాతల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.తిరుమలాయపాలెం మండలం రఘునాధపాలెం గ్రామానికి చెందిన, కోండ్రు ప్రసాద్ కుటుంబంలో ఈ విషాదం చోటుచేసుకుంది. కోండ్రు ప్రసాద్ దంపతులకు ఆడ కవలలు జన్మించారు. ఇద్దరు చిన్నారులతో కుటుంబంలో ఆనందం వెల్లివిరియాల్సిన సమయంలో విధి వక్రించింది. చిన్నారులకు జన్మనిచ్చిన తల్లి కేవలం 45 రోజులకే మృతి చెందింది. దీంతో అప్పుడే కళ్లు తెరిచి ప్రపంచాన్ని చూస్తున్న ఆ ఇద్దరు పసికందులు తల్లి ప్రేమకు శాశ్వతంగా దూరమయ్యారు. తల్లి ఒడిలో పెరగాల్సిన చిన్నారులు మాతృమూర్తి సంరక్షణ లేకుండా పెరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. పసికందుల పెంపకం అంటే ఎంతో శ్రద్ధ, సమయం, సంరక్షణతో కూడుకున్న బాధ్యత. ముఖ్యంగా తల్లిపాలు తాగే వయసులో ఉన్న చిన్నారులకు ప్రత్యామ్నాయ పోషణ అందించడం, సమయానికి ఆహారం ఇవ్వడం, ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించడం ఎంతో అవసరం. ఇద్దరు చిన్నారులు ఒకేసారి పెరుగుతుండటంతో వారి అవసరాలు కూడా రెట్టింపుగా ఉంటాయి. పాలపొడి, పోషకాహారం, దుస్తులు, వైద్య పరీక్షలు, మందులు వంటి అవసరాలు నిరంతరం ఉంటాయి. చిన్నారులు ఎదిగే కొద్దీ వారి అవసరాలు మరింత పెరుగుతాయి. తల్లి లేని లోటును ఎవరూ తీర్చలేకపోయినా, వారి పెంపకానికి అవసరమైన సహకారం అందిస్తే వారి బాల్యం కొంతైనా భద్రంగా సాగుతుంది.తల్లి మరణంతో కుటుంబంపై పడిన బాధ్యత చిన్నది కాదు. ఇద్దరు ఆడపిల్లలను పెంచి పెద్ద చేయడం, వారికి మంచి పోషణ అందించడం, అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవడం, భవిష్యత్తులో విద్యాబుద్ధులు నేర్పించడం వంటి ఎన్నో బాధ్యతలు కుటుంబం ముందున్నాయి. ప్రస్తుత అవసరాలకే కాకుండా చిన్నారులు పెరిగి పెద్దయ్యే వరకు వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే సహాయం అవసరమవుతోంది. ఒక్కరోజు సహాయం కంటే నిరంతర సహకారం అందితేనే ఆ చిన్నారులకు నిజమైన అండ లభిస్తుంది.

మానవతావాదుల చేయూత కోసం ఎదురుచూపు

తల్లిని కోల్పోయిన ఆ ఇద్దరు పసికందుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఆర్థికంగా స్థోమత ఉన్నవారు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు చిన్నారుల పరిస్థితిని అర్థం చేసుకుని తమవంతు సహాయం అందించాలని కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు. పాలపొడి, పోషకాహారం, వైద్య ఖర్చులు, ఇతర అవసరాల కోసం చేయూతనివ్వాలని కోరుతున్నారు. చిన్నారుల భవిష్యత్తు కోసం దీర్ఘకాలిక సహాయం అందించే దాతలు ముందుకొస్తే కుటుంబానికి ఎంతో ఊరట కలుగుతుంది.అమ్మ ప్రేమను తిరిగి తీసుకురాలేకపోయినా.. ఆప్యాయతను పంచవచ్చు. తల్లి లేని లోటును తీర్చలేకపోయినా.. వారి జీవితాలకు భరోసా కల్పించవచ్చు. 45 రోజులకే మాతృవియోగాన్ని చవిచూసిన ఆ ఇద్దరు పసికందుల జీవితాల్లో మానవత్వపు వెలుగులు నింపేందుకు దాతలు ముందుకు రావాలి. ఆ చిన్నారుల భవిష్యత్తుకు సమాజం అండగా నిలవాలి.

♦ ఎల్ నీనో ప్రభావంతో ఈ ఏడాది మొదటిసారిగా ఎత్తని కిన్నెరసాని గేట్లు!
♦ ముగిసిన వర్షాకాలం
♦ 407అడుగుల సామర్థ్యం గల రిజర్వాయర్ నీటిమట్టం
♦ ప్రస్తుతం 404,80 అడుగుల వరకు నీరు నిల్వ!
♦ గత ఏడాది 13 టిఎంసిల నీటిని గోదావరిలోకి విడుదల చేసిన డ్యామ్ సైట్ అధికారులు
♦ ఆర్నాబ్ మురసు తుఫాన్లు వచ్చినా కూడా రిజర్వాయర్ లోకి ఇన్ఫ్లో నిల్
♦ కేటీపీఎస్‌కు తాగుబి సాగు నీటిని దృష్టిలో పెట్టుకొని
♦ వ్యూహాత్మకంగా నీటిని నిల్వ ఉంచుతున్న డ్యామ్ సైట్ అధికారులు!





మారుతున్న ప్రకృతి వైపరీత్యాలు!



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 3 ,(ప్రజా జ్యోతి) కాలం మారింది మైనరోయ్ అంటూ ఒక సినీ రచయిత రాసిన గేయం మాదిరిగా నేడు ప్రకృతి వైపరీత్యంలో మార్పులు రావడంబిబి కరువు పరిస్థితులు దాపరించడం నేడు అన్ని చవిచూస్తున్నామనిపిస్తుంది, గత కొన్ని నెలల నుండి శాస్త్రవేత్తలు తెలిపిన ఎల్ నీనో ప్రభావంతో వర్షాలు కురవకపోవడం, వర్షాకాలంలో వేసవి నీ తలపించే విధంగా ఎండ తీవ్రత, చలి గాలులు, ఒకవైపు తుఫాన్ ప్రభావం, ఈ విధమైన వాతావరణాలు చూస్తుంటే రానున్న రోజుల్లో తాగునీటి కష్టాలు, నిత్యవసర సరుకుల ధరలు పెరగడం, కనీ విని ఎరుగని రోగాలు ఏర్పడుతునడంతో రాను రాను ఇంకా ఎలాంటి ప్రకృతిలో మార్పులు చోటు చేసుకుంటాయేమోనని ప్రజలు ఒక రకమైన భయాందోళన చెందుతున్నారు, ఇదిలా ఉండగా గత కొంతకాలం నుండి ఎల్ నీ నో ఎఫెక్ట్ తో పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని రిజర్వాయర్లోకి ప్రతి సంవత్సరం వర్షాకాలంలో భారీగా వరద నీరు చేరడంతో407 అడుగుల సామర్థ్యం గల రిజర్వాయర్ నీటిమట్టం406 అడుగుల వరకు చేరగానే డ్యామ్ సైట్ అధికారులు కొంత నీటిని కిన్నెరసాని దిగువ ప్రాంతానికి విడుదల చేసేవారు, కానీ ఈ ఏడాది ఏర్పడిన ఎల్ ని నో ప్రభావంతో వర్షాకాలం పూర్తయినప్పటికీ సరైన వర్షాలు కురవక రిజర్వాయర్లోకి నీరు చేరకపోవడంతో ఒకసారి కూడా కిన్నెరసాని గేట్లు ఎత్తకపోవడం చరిత్రాత్మకంగా నిలిచింది, గత పది సంవత్సరాల క్రితం ఇదేవిధంగా వర్షాకాలంలో సరైన వర్షాలు కురవక కిన్నెరసాన్ని గేట్లు ఎత్తలేదు, ఈ ఏడాది ఎల్ ని నో ప్రభావం ఉన్నప్పటికీ ఒకవైపు ఆర్నాబ్ తుఫాన్ ,మరోవైపు మురసు తుఫాన్ వచ్చిపోతున్నప్పటికీ నేటి వరకు కిన్నెరసాని రిజర్వాయర్ లోకి నీరు ఇన్ఫ్లో రాకపోవడం విశేషం! ! గత ఏడాది వర్షపాతం పరిస్థితి అనుకూలంగా ఉండి స్వల్పంగా వర్షాలు కురిసిన కారణంగా సుమారు 13 టీఎంసీల నీటిని డ్యాంసైట్ అధికారులు కిన్నెరసాని రిజర్వాయర్ దిగువ ప్రాంతానికి విడుదల చేశారు, ప్రతి వర్షాకాలంలో రిజర్వాయర్ లోకి నీరు చేరుతుండడంతో కొన్ని వేల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగు ప్రాంతానికి విడుదల చేసేవారు కానీ ఈ ఏడాది ఎల్ నిను ప్రభావం కారణంగా ఒకసారి కూడా కిన్నెరసాని గేట్లు ఎత్తకపోవడం పదేళ్ల తర్వాత నేడు ఏర్పడిందని డ్యాం సైట్ అధికారులు తెలిపారు, ప్రస్తుతం కిన్నెరసాని రిజర్వాయర్ నీటిమట్టం404, 80 అడుగులకు ఉండగా 7.8 టిఎంసిల నీరు రిజర్వాయర్లో నిలువ ఉందని కే టి పి ఎస్ అధికారులు తెలిపారు, ఇదిలా ఉండగా కిన్నెరసాని రిజర్వాయర్ నుండి పదివేల ఎకరాలకు సాగునీరుబిబి కొత్తగూడెంబి పాల్వంచ ప్రాంతానికి తాగునీరు బిబిఅదే విధంగా కేటీపీఎస్ కర్మాగారానికి రిజర్వాయర్లో సరిపడా నీటిని నిల్వ ఉంచి ముందస్తు వ్యూహాత్మకంగా డ్యామ్ సైట్ అధికారులు ముందుకు పోతున్నారు, గత నెలలో చెదురు మొదలు వర్షాలు కురవగా కిన్నెరసాని రిజర్వాయర్ నీటిమట్టం 406 అడుగుల వరకు చేరినప్పటికీ డ్యామ్ సైట్ అధికారులు రిజర్వాయర్ కెపాసిటీని తాగు, సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీటిని నిల్వ చేస్తున్నారు, ఏదేమైనప్పటికీ మారుతున్న కాలాలు ప్రకృతిలో మార్పులు చోటు చేసుకోవడంతో మానవ శైలి విధానంలో కూడా మార్పులు చోటు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు, ఇప్పటికైనా ప్రజలు ప్రకృతిలో వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు చెబుతున్న హెచ్చరికలను పరిగణలోకి తీసుకొని నీటిని వృధా చేయకుండాబి విద్యుత్తును పొదుపుగా వాడుకోవడంబి అనవసరమైన ఖర్చులకు పోకుండా ఇలాంటివి కొన్ని తగ్గించుకుంటే భవిష్యత్తు తరాల వారికి ఎంతగానో మేలు చేసిన వారముగా భావించి ప్రజలు ముందుకు పోవాలని పలువురు కోరుతున్నారు

సదాశివపేటలో ఏసీబీ దాడి రూ. 20 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన మండల వ్యవసాయ అధికారి

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో అవినీతి నిరోధక శాఖ అధికారులు భారీ దాడి నిర్వహించారు. ఎరువుల వ్యాపారం నిరాటంకంగా



సాగేందుకు లంచం డిమాండ్ చేసిన మండల వ్యవసాయ అధికారి జి. రమేష్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... ఫిర్యాదుదారుడి అల్లుడు నిర్వహిస్తున్న ఫెర్టిలైజర్ షాపును ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా వ్యాపారం సాగనిచ్చేందుకు ఏవో రమేష్ మొత్తం రూ. 30,000 లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19న మొదటి విడతగా రూ. 10,000 స్వీకరించారు. మిగతా రూ. 20,000 నగదును మంగళవారం తన కార్యాలయంలో బాధితుడి నుంచి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం సొమ్ము రూ. 20,000ను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ విధులను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా లంచం డిమాండ్ చేసిన ఏవో రమేష్‌ను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. నిందితుడిని హైదరాబాద్‌లోని రెండవ అదనపు ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు ఏఐతో చెక్

మొదటిపేజీ తరువాయి..

కృత్రిమ మేధ ఆధారిత డిజిటల్ వ్యవస్థను రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల్లో అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి లావాదేవీ పారదర్శకంగా జరిగేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇందుకోసం ఐటీ శాఖ సమన్వయంతో వారం రోజుల్లోగా టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు మార్కెట్ యార్డుల ఆధునికీకరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ పనితీరుపై అధికారులకు పలు సూచనలు చేశారు. మార్కెట్ యార్డుకు రైతు వచ్చినప్పటి నుంచి పంట విక్రయ ప్రక్రియ పూర్తయ్యే వరకు జరిగే ప్రతి దశను ఒకే డిజిటల్ వేదికపై నమోదు చేయాలని ఆదేశించారు. యార్డుకు వచ్చిన రైతుల వివరాలు, వారు తీసుకొచ్చిన పంట పరిమాణం, నాణ్యత, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల కార్యకలాపాలు, వేలం ప్రక్రియకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలన్నారు. డిజిటల్ విధానం ద్వారా మార్కెట్ యార్డుల్లో జరిగే లావాదేవీలను పర్యవేక్షించడంతో పాటు అక్రమాలు, అవకతవకలకు అవకాశాలు తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది. పంటల తూకం, ధర నిర్ణయం, వేలం, విక్రయాలకు సంబంధించిన వివరాలు ఒకే వేదికపై నమోదైతే రైతులకు మరింత స్పష్టత లభించే అవకాశం ఉంటుంది. ఏ దశలోనూ సమాచారం దాచిపెట్టకుండా, సంబంధిత వివరాలను అధికారులు పర్యవేక్షించేలా సాంకేతిక వ్యవస్థను తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థ అమల్లోకి వస్తే రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ల నిర్వహణలో సాంకేతిక మార్పులకు మార్గం సుగమం కానుంది. మరోవైపు హైదరాబాద్ శివార్లలో నిర్మిస్తున్న కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ పనుల పురోగతిపైనా సమావేశంలో చర్చించారు. నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పండ్ల రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం, పంటల విక్రయాల్లో మధ్యవర్తుల ప్రభావాన్ని తగ్గించడం, మార్కెట్ మౌలిక వసతులను ఆధునికీకరించడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోంది.

ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో తలెత్తిన అతిపెద్ద యుద్ధానికి ముగింపు పలికేందుకు వచ్చే వారం అబుదాబిలో రష్యా, ఉక్రెయిన్, అమెరికా ప్రతినిధుల మధ్య చర్చలు జరగనున్నాయి. ఈ కీలక భేటీకి ముందే దాడులు మళ్లీ తీవ్ర రూపం దాల్చడం గమనార్హం. 2022లో రష్యా దండయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి లక్షల్లో ప్రాణాలు కోల్పోగా.. మిలియన్ల మంది నిరాశ్రయులయ్యారు. ఈ యుద్ధాన్ని నిలిపివేసేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా, ఫిబ్రవరి తర్వాత తొలిసారిగా ఈ చర్చలు జరగనున్నట్లు వాషింగ్టన్, క్రెమ్లిన్ ధ్రువీకరించాయి. జర్మనీ పర్యటనలో ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు... రష్యా తమ దేశంపై 'భారీ' దాడికి పాల్పడిందని, అమెరికాలో కీలకమైన ఎన్నికల రోజునే ఈ దాడులు జరగడం మాస్కో ఆలోచనా ధోరణికి అద్దం పడుతోంది అని వ్యాఖ్యానించారు. "అమెరికా తమ సంకేతాన్ని గమనించదని రష్యన్లు భావిస్తున్నారు. కానీ ఇటువంటి భయానక దాడులను గుర్తించి, తక్షణమే అడ్డుకోవాలి" అని జెలెన్‌స్కీ పిలుపునిచ్చారు. మధ్య డ్నెప్రోపెట్రోవ్‌స్కీ ప్రాంతంలో మంగళవారం రష్యా జరిపిన దాడిలో ఇద్దరు మృతి చెందగా, 20 మంది గాయపడినట్లు స్థానిక నాయకుడు ఒలెక్సాండర్ గంజా తెలిపారు. సోమవారం రాత్రి జెపోరిజియాలోని కోమిషువాఖా గ్రామంలో మానవతా సాయం కేంద్రంగా ఉన్న ఒక పాఠశాలపై రష్యా బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో భవనం నేలమట్టమైంది. ఈ ఘోర విషాదంలో కనీసం 33 మంది మరణించారని అధికారులు ధ్రువీకరించారు. కోమిషువాఖా గ్రామంలో 'ఇంకా చాలామంది శిథిలాల కింద చిక్కుకుపోయారు' అని జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితులు అనుకూలించినంత మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, 48 మంది ఆచూకీ లభించలేదని తాత్కాలిక ప్రాంతీయ గవర్నర్ మైఖైలో సెమికిన్ మంగళవారం వెల్లడించారు. దక్షిణ ఖేర్సన్ ప్రాంతంలో అత్యంత సుదీర్ఘంగా సాగిన స్థానిక కాల్పుల విరమణ ఒప్పందం ఆదివారంతో ముగిసింది. ఈ శాంతి ఒప్పందం పునరుద్ధరణపై ఆశలు చిగురించినప్పటికీ, ఆ వెంటనే దాడులు జరగడం గమనార్హం. ఈ స్థానిక కాల్పుల విరమణ 'శాంతి వైపు అడుగులు' వేసేలా చేసి ఉండొచ్చు కానీ 'ఈ వరుస హత్యల ద్వారా రష్యా పూర్తిగా వ్యతిరేకతను ప్రదర్శిస్తోంది' జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రెయిన్‌కు సైనిక, ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రధాన దేశాలలో ఒకటైన జర్మనీలో జెలెన్‌స్కీ పర్యటిస్తున్నారు. అక్కడి ఛాన్స్‌లర్ ఫ్రీడ్రిచ్ మెర్జ్‌తో ఆయన సమావేశం కానున్నారు. "ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఇంధన రంగానికి మద్దతు ఇవ్వడమే ఈ చర్చల ప్రాధాన్యత" అని బెర్లిన్ చేరుకున్న సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు తెలిపారు. అబుదాబిలో అమెరికా మధ్యవర్తిత్వంలో చర్చలకు వారం రోజుల ముందు ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. మరోవైపు ట్రంప్ యంత్రాంగం మాస్కో వైపే మొగ్గు చూపుతోందేమోనని ఐరోపా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ మాట్లాడుతూ.. అబుదాబి చర్చలు నవంబర్ 10-11 తేదీలలో జరుగుతాయని వెల్లడించారు. బుధవారం బ్రస్సెల్స్‌లో అమెరికా ప్రతినిధులు యూరోపియన్, నాటో అధికారులతో భేటీ అవుతారని విట్‌కాఫ్ తెలిపారు. ఈ సమావేశంలో ఉక్రెయిన్, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, నాటో, ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొంటారని యూరోపియన్ కమిషన్ పేర్కొంది.

నకిలీ నోట్ల ముఠా గుట్టురట్టు!

కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం

రూ.6.78 కోట్ల దొంగనోట్లు స్వాధీనం

నలుగురు నిందితుల అరెస్టు.. మరో ముగ్గురు పరారీ

ప్రింటర్లు, స్కానర్లు, కట్టింగ్ యంత్రాలు సహా భారీగా సామగ్రి పట్టివేత

అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్ 3 (ప్రజాజ్యోతి): నకిలీ కరెన్సీ నోట్ల తయారీ ముఠా గుట్టును అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు రట్టు చేశారు. సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో మహేశ్వరం జోన్ పరిధిలోని ఫ్యూచర్ సిటీ కమిషన రేట్ పోలీసులు, షాద్‌నగర్ ప్రత్యేక ఆపరేషన్ బృందం (ఎస్‌ఓటీ) సంయుక్తంగా నిర్వహించిన



ఆపరేషన్‌లో నకిలీ నోట్ల తయారీకి పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు రూ.6 కోట్ల 78 లక్షల విలువైన నకిలీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ డా,తరుణ్ జోషి, మహేశ్వరం జోన్ డీసీపీ డా,కే నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కెపివి రాజు, అబ్దుల్లాపూర్ మెట్టు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రాజు, షాద్నగర్ జోన్ ఎస్ఓటి ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ లతో కలిసి ఆయన ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. నవంబర్ 1వ తేదీ రాత్రి 10.15 గంటల సమయంలో రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రధాన ద్వారం ఎదురుగా, బాలాజీ ధాబా సమీపంలో జాతీయ రహదారి-65పై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మారుతి డిజైర్ కారులో నకిలీ నోట్లను తరలిస్తున్న నలుగురు పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి రూ.6,78,00,000 విలువైన నకిలీ నోట్లతోపాటు నేరానికి ఉపయోగించిన పలు పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు అరెస్టు చేసిన నిందితులు:

1)మదుపోజు కర్ణాకర్ (27) – ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామం.2)చిన్నోళ్ల మాణిక్యరెడ్డి (52) – మెద్చల్-మల్కాజిగిరి



జిల్లా,3)చెరుకుపల్లి రత్నాకర్‌రెడ్డి (30) – జగిత్యాల జిల్లా, కోసునూరుపల్లి గ్రామం.4)కరణం అజయ్‌కుమార్ (34) – మహబూబ్‌నగర్ జిల్లా,

పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు:

1)జెల్లి వెంకటేష్ (30) – అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,సాయినగర్ కాలనీ.2)కుంజ బాలరాజు (46) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,3)కంపసాటి శ్రీనివాస్ (38) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో..

సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో నిందితులు నకిలీ కరెన్సీ నోట్లను తయారుచేసి మార్కెట్‌లో చలామణి చేయాలని కుట్ర పన్నారు. తొలుత మొదటి, రెండో, నాలుగో నిందితులు నకిలీ నోట్ల తయారీకి ప్రయత్నించి విఫలమయ్యారు. అనంతరం మొదటి, రెండో, నాలుగు, ఐదు, ఆరు నిందితులు మరో పథకం రచించారు.పోలీసు అధికారులుగా నటిస్తూ నకిలీ గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టల్ ఉపయోగించి కస్టమర్లను బెదిరించి డబ్బులు వసూలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వేర్వేరు వ్యక్తుల నుంచి రూ.2 లక్షలు, రూ.3 లక్షలు చొప్పున మొత్తం రూ.5 లక్షలు వసూలు చేసి తమలో తాము పంచుకున్నారు.

కుంట్లూరులో నకిలీ నోట్ల తయారీ కేంద్రం:

అనంతరం మొదటి నుంచి నాలుగో నిందితులు కుంట్లూరులో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. నకిలీ కరెన్సీ తయారీ కోసం ప్రింటర్లు, స్కానర్, లామినేషన్ యంత్రం తదితర పరికరాలను సమకూర్చుకున్నారు.మొదటి నిందితుడు అసలైన రూ.500 నోట్లను స్కాన్ చేసి, ఫొటోషాప్ సాఫ్ట్‌వేర్ ద్వారా వాటి చిత్రాలను సవరించి నకిలీ నోట్లు ముద్రించే విధానాన్ని యూట్యూబ్ వీడియోలు, సామాజిక మాధ్యమాల ద్వారా నేర్చుకున్నాడు. ముద్రించిన నోట్లను కత్తిరించి, అవసరమైన ప్రక్రియలు పూర్తి చేసి మార్కెట్‌లో చలామణి చేయాలని ప్రణాళిక రూపొందించారు.

ఒకటి ఇస్తే మూడు.. నాలుగు రెట్లు నకిలీ నోట్లు!:

నకిలీ నోట్లను నేరుగా మార్కెట్‌లో చలామణి చేయడంలో విఫలమైన తర్వాత మొదటి, రెండో నిందితులు మరో కొత్త పద్ధతిని ఎంచుకున్నారు. ఒక రూపాయి అసలు కరెన్సీకి మూడు లేదా నాలుగు రూపాయల విలువైన నకిలీ నోట్లను ఇస్తామంటూ కస్టమర్లను ఆకర్షించాలని పథకం వేశారు.ముందుగా అసలైన కరెన్సీని చూపించి నమ్మకం కలిగించే వారు. అనంతరం ముఠా సభ్యులు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, వాకీటాకీలు, నకిలీ తుపాకులతో పోలీసు అధికారులుగా నటిస్తూ, నకిలీ నంబర్ ప్లేట్లు ఉన్న వాహనాల్లో అక్కడికి చేరుకునేవారు. కస్టమర్లను బెదిరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ భయపెట్టి వారి వద్ద ఉన్న అసలైన డబ్బును దోచుకుని పరారయ్యేవారు. ఈ క్రమంలో నవంబర్ 1న (టీఎస్ 04 ఈ వై 7291) మారుతి డిజైర్ కారులో నలుగురు వ్యక్తులు నకిలీ కరెన్సీ నోట్లను విజయవాడకు తరలిస్తున్నారని పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. దీంతో ఎస్ ఐ పి, అబ్దుల్లాపూర్మెట్ పోలీసులతో కలసి అబ్దుల్లాపూర్ మెట్ లోని రామోజీ ఫిలిం సిటీ ప్రధాన గేటు ముందు బాలాజీ ధాబా సమీపంలో తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వాహనాన్ని అడ్డగించి తనిఖీ చేయగా కారులోని డిక్కీలో 8 లక్షల విలువైన 1600 నోట్లు కట్టలు, డమ్మీ పిస్టల్, రెండు బాబు సింగ్ వాకీటాకీ సెట్లు గుర్తించారు. హయత్ నగర్ మండలం కుంట్లూరులోని ఒక అద్దె ఇంట్లో సదరు నిందితులు నకిలీ కరెన్సీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడయింది. నిందితులు అసలు కరెన్సీ నోట్ల చిత్రాలు కంప్యూటర్ సాఫ్ట్వేర్, ప్రింటింగ్ పరికరాలను ఉపయోగించి పెద్ద మొత్తంలో నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. నిందితులు పోలీసు సిబ్బంది గా నటిస్తూ కాబోయే కొనుగోలుదారులను ఇతర వ్యక్తులను బెదిరించడానికి నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, డమ్మీ పిస్టల్స్ వాకీటాకీలను కుంట్లూరు లోని అద్దె ఇంట్లో సోదాలు నిర్వహించి 6.7 కోట్ల విలువైన 134 కట్టల 500 రూపాయల కరెన్సీ నోట్లతో పాటు నకిలీ కరెన్సీ తయారీలో ఉపయోగించినట్లు ఆరోపణలు ఉన్న సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 860/2026గా కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 178, 179, 180, 181, 318(4), 204, 205, 351(2), 61(2), 3(5) సెక్షన్లతోపాటు భారత వైర్‌లెస్ టెలిగ్రాఫీ చట్టంలోని 3, 6 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఇళ్ళ స్థలాల సాధనకై జేఎన్జే సొసైటీ సభ్యుల ధర్నా

పేట్ బషీరాబాద్, నిజాంపేట్ స్థలాలే ఇవ్వాలని డిమాండ్

జర్నలిస్టుల ఇళ్ళస్థలాల పై జాప్యం తగదు

ప్రత్యేక జీవో ద్వారా స్థలాలు కేటాయించాలి

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 03(ప్రజాజ్యోతి): ఇళ్ళస్థలాల కోసం పద్దెనిమిదేళ్ళుగా ఎదురు చూస్తున్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ సభ్యులు తమకు ఇకనైనా ప్రభుత్వం ఇళ్ళస్థలాలిచ్చి న్యాయం చేయాలని కోరుతూ



మంగళవారం ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ(టీమ్ జేఎన్ జే) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో సొసైటీ సభ్యులతో పాటు పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ ధర్నాలో పలువురు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం జాప్యం చేయడం సరైంది కాదని అన్నారు. 18 ఏళ్ళ క్రితం జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి పేట్ బషీరాబాద్, నిజాంపేట్ లలో కేటాయించి స్థలాలను ఆ సొసైటీ సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమని ధ్వజమెత్తారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ స్థలాలు కేటాయించేలా ప్రత్యేక జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా, జర్నలిస్టులకిచ్చిన ఇళ్ల స్థలాల హామీని అమలు చేయకపోవడం బాధాకరమని అన్నారు. 18 ఏళ్ల క్రితం ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లించి ఇళ్ల స్థలాల కోసం ఇంతకాలం ఎదురుచూస్తున్న జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ సభ్యులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిజాం పేటలో సర్వే నంబర్ 332లో 32 ఎకరాలు, పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 25/2 లో 38 ఎకరాల భూమి కేటాయించారని, ఈ భూమిని ఇప్పుడు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జర్నలిస్టుల ఆశలపై నీళ్లు చల్లడమేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు



ఇస్తామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు హామీలిచ్చారని వారు గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు (జీవో) జారీ చేసి జేఎన్ జే సొసైటీ సభ్యులకు, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. సొసైటీ సభ్యులు రమణారావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పాల్గొన్న సభ్యులు తమకు పేట్ బషీరాబాద్, నిజాంపేట స్థలాలనే ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేశారు.

సీనియర్ పాత్రికేయులు ఎంవీఆర్ శాస్త్రి, జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, టీఆర్ ఎస్ మీడియా విభాగం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, జేఎన్ జే సొసైటీ నాయకులు అశోక్ రెడ్డి, శ్రీనివాసరావు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్లు ఎం. రవికుమార్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

చిన్న సిటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రాజెక్టును వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. పింక్ లైన్ అని పిలిచే పూణె మెట్రో లైన్3ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగానే ఆయన పట్టణాభివృద్ధి గురించి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కాగా ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా పాల్గొన్నారు. మన పట్టణాలు కేవలం నివసించే ప్రదేశాలు మాత్రమే కాదు. అవి దేశ ఆర్థిక కార్యకలాపాలకు ప్రధాన కేంద్రాలు. మనం వందలాది చిన్న పట్టణాలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చాల్సిన అవసరం ఉంది. ఈ దార్శనికతను మనస్సులో ఉంచుకునే ఈ ఏడాది అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌ను ఆమోదించాం. ఈ ఫండ్ కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల నిధులను అందిస్తోంది. రానున్న సంవత్సరాల్లో దేశంలోని పట్టణాలకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే దీని లక్ష్యం. ఇందుకోసం స్థానిక సంస్థలు, ప్రైవేటు రంగానికి చెందిన సహచరులు ముందుకు రావాలని నేను కోరుతున్నాను. మనమందరం ఒక మిషన్ మోడ్ లో కలిసి పనిచేయాలని సూచించారు. కొత్తగా ప్రారంభించిన మెట్రో ప్రాజెక్టుల వల్ల పుణెలోని కొత్త, పాత ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు.

"పుణె మెట్రోలో మరొక లైన్ ఈ రోజు ప్రారంభం కావడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. పదేళ్ల క్రితం, పుణెలో ఈ ప్రాజెక్టు మొదటి దశకు శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. హింజావాడి, శివాజీనగర్ మధ్య మెట్రో సేవలు ప్రారంభం కావడంతో, పుణెలోని ఒక ప్రధాన ఐటీ హబ్‌కు ఇప్పుడు మెరుగైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ రోజు పనులు ప్రారంభమైన కొత్త లైన్, పుణె పాత, కొత్త ప్రాంతాల మధ్య అనుసంధానాన్ని మరింత పటిష్టం చేస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.భారతదేశం అభివృద్ధిలో పుణె పాత్రను హైలెట్ చేస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మహానగరం ఐటీ, ఆటోమోటివ్, ఫార్మాస్యూటికల్స్, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగాలకు కేంద్రంగా ఎదుగుతోందని అన్నారు. "ఈ రోజు పుణె నగరం వికసిత్ భారత్ శక్తిని చాటుతోంది. ఐటీ, ఆటోమోటివ్, ఫార్మాస్యూటికల్స్ నుంచి స్టార్టప్స్, ఆవిష్కరణలు, ఉత్పాదక రంగం వరకు అన్ని రంగాలకు కేంద్రంగా ఎదుగుతోంది. పుణె మన దేశ యువత కలలు, ఆకాంక్షల వేదిక. స్థానిక మెట్రో కనెక్టివిటీ బలోపేతం కావడం పుణె నగరాభివృద్ధికి సరికొత్త వేగాన్ని అందించనుంది" అని మోదీ అన్నారు.మెట్రో లైన్ కోసం ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య నమూనా (ను అనుసరించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ఈ మెట్రో ప్రాజెక్టు ప్రభుత్వ-ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో నిర్మించారు. ఇది దేశ పురోగతిని మరింత వేగవంతం చేసే విజయవంతమైన నమూనా. మిత్రులారా, ఈ రోజు భారతదేశంలోని ప్రతి పౌరుడు, యువతీ యువకులు వికసిత్ భారత్ నిర్మాణానికి పూర్తి అంకిత భావంతో పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు. గడచిన 10-12 ఏళ్లలో భారతదేశ మెట్రో నెట్‌వర్క్ విస్తరణ గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

"2014లో 248 కి.మీ ఉన్న మెట్రో నెట్‌వర్క్ ప్రస్తుతం దాదాపు 1,200 కి.మీ మేర పెరిగింది. 2014లో మెట్రో సేవలు కేవలం 5 నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేవి. కానీ నేడు దేశవ్యాప్తంగా 26 నగరాల్లో మెట్రో నడుస్తోంది. ఇప్పుడు ప్రతిరోజూ కోటి మందికి పైగా ప్రజలు మెట్రోల్లో ప్రయాణిస్తున్నారు" అని మోదీ పేర్కొన్నారు.మోదీ ప్రారంభించిన ఈ పుణె మెట్రో లైన్- 'పింక్ లైన్ మాన్, డిస్ట్రిక్ట్ కోర్ట్ మెట్రో స్టేషన్లను కలుపుతుంది. ఈ కారిడార్ హింజేవాడి ఐటీ హబ్, శివాజీనగర్ మధ్య మెట్రో కనెక్టివిటీని అందిస్తుంది. దీని వల్ల రోజూ వేలాది మందికి ప్రయాణం మరింత సులువు అవుతుంది.

పడిపోయిన యూనివర్సిటీల ర్యాంకులు!

న్యూఢిల్లీ, నవంబర్ 03(ప్రజాజ్యోతి): అంతర్జాతీయ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో భారత ఉన్నత విద్యా సంస్థలు మరోసారి సత్తా చాటాయి. లండన్‌కు చెందిన ప్రసిద్ధ సంస్థ క్వాక్వారెల్లీ సైమండ్స్ మంగళవారం రోజు ఆసియాలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాల జాబితాను విడుదల చేసింది. ఇందులో టాప్- 100లో భారతదేశం నుంచి ఐఐఎస్సీ బెంగళూరుతో పాటు ఐదు ఐఐటీలు మరోసారి చోటు దక్కించుకున్నాయి. అయితే వీటిల్లో ఏ ఒక్కటీ గతేడాదితో పోలిస్తే తమ స్థానాల్ని మెరుగుపర్చుకోలేకపోయాయి. అంటే గతేడాది కంటే దిగువ స్థానాలకు పడిపోయాయి. ఇందులో భారత్ నుంచి భారత్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన విద్యా సంస్థగా ఐఐటీ దిల్లీ నిలిచింది. ఆసియా మొత్తంలో ఇది 66వ స్థానంలో నిలిచింది. గతేడాది 59 వ ర్యాంకులో ఉండగా ఈసారి 7 స్థానాలు దిగజారింది. అయితే ఈసారి ర్యాంకింగ్స్‌లో భారతీయ విశ్వవిద్యాలయాల ప్రాతినిధ్యం పెరిగింది. మొత్తంగా ఈసారి 325 భారతీయ యూనివర్సిటీలో జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఇందులో 34 సంస్థలు తొలిసారి క్యూఎస్ ఆసియా ర్యాంకింగ్స్‌లోకి ప్రవేశించాయి. దీంతో ర్యాంకింగ్స్‌లో అత్యధిక విశ్వవిద్యాలయాల ప్రాతినిధ్యం కలిగిన రెండో దేశంగా భారత్ నిలిచింది. చైనా తొలి స్థానంలో ఉంది. టాప్- 200 లో కూడా భారతీయ వర్సిటీల సంఖ్య గతంతో పోలిస్తే పెరిగింది. కిందటేడాది టాప్ 200 జాబితాలో 20 విశ్వవిద్యాలయాలు ఈ జాబితాలో నిలవగా, ఈసారి ఆ సంఖ్య 21కి పెరిగింది. 2018లో టాప్-200 వర్సిటీల లిస్టులో భారత విద్యా సంస్థలు 17 మాత్రమే ఉన్నాయి. అక్కడి నుంచి భారత్ క్రమంగా తన సంఖ్యను పెంచుకుంటూ వస్తోంది. ఈ జాబితాలో భారత్‌లోని అన్ని ప్రముఖ విద్యా సంస్థలు ఈసారి ర్యాంకింగ్స్‌లో వెనుకబడ్డాయి. ఐఐటీ దిల్లీ 7 స్థానాల్ని కోల్పోగా, ఇతర ఐఐటీలు, ప్రముఖ విద్యా సంస్థలు కూడా ఇదే బాటలో పయనించాయి. గతేడాది జాబితాలో 64వ స్థానంలో ఉన్న ఐఐఎస్సీ బెంగళూరు ఈసారి ఏకంగా 15 స్థానాల్ని కోల్పోయి 79వ ర్యాంకుకు పడిపోయింది. మరోవైపు ఐఐటీ బాంబే కూడా 71వ స్థానం నుంచి 83వ స్థానానికి దిగజారింది. గతేడాది 70వ స్థానంలో నిలిచిన ఐఐటీ మద్రాస్ ఈసారి 85వ స్థానానికి పడిపోయింది. ఈసారి ఐఐటీ బాంబే- ఐఐటీ మద్రాస్‌ను దాటేసి ఉత్తమ వర్సిటీల్లో ముందంజలో నిలిచింది. ఇక ఐఐటీ ఖరగ్‌పూర్ గతేడాది 77వ ర్యాంకులో ఉండగా, ఇప్పుడు 90వ స్థానానికి పడిపోయింది. ఐఐటీ కాన్పూర్ కూడా 20వ స్థానాలు కోల్పోయింది. గతేడాది ఇది 77వ ర్యాంకులో ఉండగా ఇప్పుడు 97 కు పడిపోవడం గమనార్హం. ఇలా టాప్- 100లో నిలిచిన అన్ని భారత విద్యా సంస్థలు తమ ర్యాంకుల్ని కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇంకా గతేడాది 95వ స్థానంతో టాప్- 100 జాబితాలో ఉన్న దిల్లీ యూనివర్సిటీ ఇప్పుడు 106వ ర్యాంకుకు పడిపోయింది. మరోవైపు చండీగఢ్ యూనివర్సిటీ, లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా వంటి భారతీయ విద్యా సంస్థలు తమ ర్యాంకుల్ని మెరుగుపర్చుకున్నాయి. ఇక పరిశోధనా రంగంలో భారతీయ యూనివర్సిటీలు ఆసియాలో మంచి పనితీరు కనబరుస్తున్నాయని క్యూఎస్ ర్యాంకింగ్స్ విశ్లేషించింది. భారత్ అద్భుత పరిశోధనా సామర్థ్యాన్ని నిర్మించుకుందని క్యూఎస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెన్ సౌటర్ కొనియాడారు. పేపర్స్ పర్ ఫ్యాకల్టీలో (ఫ్యాకల్టీలు ప్రచురించే పరిశోధనా పత్రాల సంఖ్య) ఆసియాలోని టాప్- 50 జాబితాలో భారత్‌కు చెందిన 27 విశ్వవిద్యాలయాలు చోటు దక్కించుకున్నాయి. ఇందులో టాప్- 10 లో కూడా 5 సంస్థలు నిలిచాయి. ఇంకా 100 శాతం పీహెచ్‌డీ అర్హత కలిగిన అధ్యాపకులు ఉన్న విద్యా సంస్థల విభాగంలో దేశంలోని 15 సంస్థలు సంయుక్తంగా తొలి స్థానంలో నిలిచాయి. అయితే ఇక్కడ ఈ పరిశోధనా శక్తిని అంతర్జాతీయ గుర్తింపుగా, సమాజంపై మరింత ప్రభావం చూపేలా మార్చడమే ప్రస్తుతం భారత్ ముందున్న ప్రధాన సవాలు అని బెన్ సౌటర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, పరిశోధనలో నాణ్యత, ప్రపంచవ్యాప్త గుర్తింపును పెంచేందుకు నిరంతర పెట్టుబడులు అవసరం అని సూచించారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక కౌన్సిల్

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలు కేవలం చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా భారీ పరిశ్రమలు, స్టార్టప్‌లు, వివిధ వ్యాపార రంగాల్లోనూ తమదైన ముద్ర వేయాలన్నది ఈ కౌన్సిల్ ఏర్పాటు వెనుక ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ నేపథ్యంలో ఈ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు సీతక్క వివరించారు. మహిళా పారిశ్రామికవేత్తలతో పాటు పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, ఇతర కీలక భాగస్వాములకు ఇందులో భాగస్వామ్యం కల్పించినట్లు తెలిపారు. మహిళలు ప్రారంభించిన వ్యాపారాలకు పెట్టుబడులు సమకూర్చడం, కొత్త మార్కెట్లను పరిచయం చేయడం, వ్యాపార విస్తరణకు అవసరమైన ప్రభుత్వ విధానపరమైన మద్దతు అందించడం వంటి అంశాల్లో ఈ కౌన్సిల్ కీలక పాత్ర పోషించనుంది. మహిళా పారిశ్రామిక రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలు, ఎదురవుతున్న సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలను సమగ్రంగా విశ్లేషించి ప్రత్యేక శ్వేతపత్రాన్ని రూపొందించనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967